


# విజయభాను






విశాఖపట్నం, బుధవారం 25-08-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 296 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# అగ్రిగోల్డ్ హామీని నిలబెట్టుకున్నాం

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**అగ్రిగోల్డ్‌లో డిపాజిట్ చేసి మోసపోయిన డిపాజిట్‌దారులకు పాదయాత్రలో, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు నగదు చెల్లింపు... అగ్రిగోల్డ్‌లో రూ.10వేల లోపు డిపాజిట్ చేసి మోసపోయిన మరో 3.86 లక్షల మంది డిపాజిటర్లకు రూ.207.61 కోట్లను, రూ.10 వేల నుంచి రూ.20వేల లోపు డిపాజిట్ చేసి మోసపోయిన దాదారు 3.14 లక్షల మంది బాధితులకు రూ. 459.23 కోట్లను, గౌరవ హైకోర్టు నిర్దేశించిన విధంగా మొత్తం 7 లక్షలకు పై చిలుకు అర్హులైన అగ్రిగోల్డ్ బాధితులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించి, సీఐడీ ద్వారా నిర్ధారించి రూ.666.84 కోట్లను క్యాంప్ కార్యాలయంలో కంప్యూటర్ బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసిన సీఎం వైయస్.జగన్.**

తాడేపల్లి : అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటామని ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి స్పష్టం చేశారు. దీనిలో భాగంగా 10లక్షల 45వేల కుటుంబాలకు రూ.905.57 కోట్లు చెల్లించినట్లు సీఎం జగన్ తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ అగ్రిగోల్డ్ డిపాజిట్‌దారుల బ్యాంకు ఖాతాల్లో రెండో విడత పరిహారాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. రెండో దశ కింద రూ.20వేల లోపు 7 లక్షల మంది డిపాజిటర్ల ఖాతాల్లో రూ.666.84 కోట్ల నగదు జమ చేశామని పేర్కొన్నారు. ప్రైవేట్ సంస్థ బాధితులకు న్యాయం చేసిన దాఖలాలు దేశంలో ఎక్కడా లేదని, పేద ప్రజల కోసం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని సీఎం జగన్ అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న మనుషుల కోసమే అగ్రిగోల్డ్ స్కామ్ జరిగిందని, గత ప్రభుత్వం అగ్రిగోల్డ్ యాజమాన్యంతో కుమ్మక్కైందని సీఎం జగన్ అన్నారు. ప్రైవేట్ సంస్థ బాధితులకు న్యాయం చేసిన దాఖలాలు దేశంలో ఎక్కడా లేవని, 2019 నవంబర్‌లోనే 3.40 లక్షల మందికి రూ.238.73 కోట్లు చెల్లించామని సీఎం జగన్ తెలిపారు. రూ.20వేల లోపు డిపాజిటర్ల ఖాతాల్లో రూ.666.84 కోట్లు, 10లక్షల 45వేల కుటుంబాలకు రూ.905.57 కోట్లు జమ చేశామని సీఎం తెలిపారు. అగ్రిగోల్డ్ వ్యవహారం కొలిక్కి రాగానే మిగిలిన డిపాజిటర్లకు చెల్లింపులు

తరువాయి 2లో..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ ఆంధ్రభారతిలో మంగళవారం సాయంత్రం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డిని, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి శంకరనారాయణ లను వారి వారి నివాసంలో కలిశారు. ఈ ఆత్మీయ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. జిల్లాకు సంబంధించిన రోడ్ల నిర్మాణ ప్రగతిపై, ముఖ్యంగా నరసన్నపేట ప్రధాన రహదారి విస్తరణ పనుల గురించి, అలాగే శ్రీకాకుళం ఆమదాలవలస రోడ్డు రెండు లైన్ల ప్రాజెక్టు పైన సుదీర్ఘంగా చర్చించారు.

## దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రైవేట్ కంపెనీ మోసం చేసి ఎగ్గొట్టిన సొమ్మును బాధితులకు అందించడం జరుగుతుంది

### ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి




విశాఖపట్నం : అగ్రిగోల్డ్ లో డిపాజిట్ చేసి మోసపోయిన బాధితులకు తన మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం వారికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెండవ విడతలో 10 వేల నుండి 20 వేల రూపాయలు డిపాజిట్ చేసిన బాధితులకు నేరుగా వారి అకౌంటులో జమ చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మంచి కార్యక్రమానికి శ్రీకారంచుడుతున్నామని దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రవేట్ కంపెనీ మోసం చేసి ఎగ్గొట్టిన సొమ్మును బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. తోపుడుబళ్లు, రిక్షాకార్మికులు, చిరువ్యాపారులు లాంటి కష్ట జీవులు ఎంతో కష్టపడి సంపాదించిన సొమ్మును అందులో పెట్టి నష్టపోయారన్నారు. వారందరికి అసరాగా మానవత్వం తో భరోసా కల్పించడం జరుగు తున్నదన్నారు. అర్హులైన బాధితులకు పారదర్శకంగా గ్రామ, వార్డు, వాలంటీర్ల సచివాలయాల ద్వారా

తరువాయి 2లో..



## సీఎం జగన్‌ను కలిసిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు కలిశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. కాగా గుంటూరు బీటెక్ విద్యార్థిని రమ్య హత్య ఘటనపై స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ స్పాట్ విచారణకు ప్రత్యేక బృందాన్ని నియమించిన విషయం విదితమే. ఈ క్రమంలో ఈ టీం మంగళవారం గుంటూరులో పర్యటించింది. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ ఛైర్మన్ అరుణ్ హల్దర్ మాట్లాడుతూ.. అతి తక్కువ సమయంలోనే నిందితుడిని అరెస్ట్ చేయడం సహా బాధిత కుటుంబానికి ఏపీ ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వ తీరును ఆయన అభినందించారు.

## ఇళ్ల లేఅవుట్ల వద్దే సామాగ్రి సరఫరా

### : మంత్రి శ్రీరంగనాథరాజు



విజయవాడ: తక్కువ ధరకే పేదలకు ఇళ్ల నిర్మాణ సామాగ్రిని అందిస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి లబ్ధిదారునికి 40 శాతం తక్కువ ధరకే సామాగ్రిని అందిస్తున్నట్లు, ఇళ్ల లే ఔట్ల దగ్గరకే మెటీరియల్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.వేల కోట్లు ఆదా చేయడంతో పాటు అదనంగా ఇంటి నిర్మాణానికి పేదలకు పావలా వడ్డీకి రుణం ఇప్పిస్తున్నామన్నారు. చదవండి: ఓరి భగవంతుడా .. కష్టాలు గట్టెక్కాయని అనుకునేలోపే.. లబ్ధిదారులకు ఆప్షన్ లు బలవంతంగా మారుస్తున్నారన్నది తప్పుడు ప్రచారమని, వారికి ఎలా కావాలంటే అలా ఇళ్లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. అక్టోబర్ 25 నుంచి మూడో కేటగిరి ఇళ్ల నిర్మాణం చేపడతున్నట్లు తెలిపారు.

## కరోనా తగ్గడంతో బయోమెట్రిక్ విధానం అమల్లోకి

అమరావతి : ప్రభుత్వ ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానం తప్పనిసరిగా అమలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు విడుదల చేసింది. కరోనా వైరస్ వ్యాప్తితో 2020 మే నుంచి బయోమెట్రిక్ హాజరు మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కరోనా తగ్గడంతో మళ్లీ బయోమెట్రిక్ అమలు చేయాలని నిర్ణయించింది.






# బాధితులకు అండగా ఉంటాం




శ్రీకాకుళం : బాధితులకు అండగా ఉంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు జగనన్న భరోసా కార్యక్రమాన్ని మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తూ డిపాజిటుదారులకు చెల్లింపులను చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ లో రూ. 10 వేలులోపు డిపాజిట్ చేసిన 3.86 లక్షల మందికి రూ.207.61 కోట్లు, రూ.10 నుంచి 20 వేల లోపు డిపాజిట్ చేసిన 3.14 లక్షల మంది బాధితులకు రూ.459.23 కోట్లు హైకోర్టు నిర్దేశించిన మేరకు గ్రామ, వార్డు వాలంటీర్ల సచివాలయాల ద్వారా గుర్తించి, సి.ఐ.డి నిర్ధారించిన 7 లక్షల పైచిలుకు అర్హులైన అగ్రిగోల్డ్ బాధితులకు రూ.666.84 కోట్లను బాధితుల ఖాతాలో జమ చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన ఏ బాధితుడు మిగిలిపోకుండా ఉండాలని గ్రామ వార్డు వాలంటీర్ల సచివాలయం ద్వారా గుర్తించామని ఆయన పేర్కొన్నారు. 2019 నవంబరులో కోర్టు ద్వారా గుర్తించిన 3.40 లక్షల మందికి రూ.238.73 కోట్లు చెల్లించామని ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో 1.07 లక్షల మందికి రూ.99.43 కోట్లను జమ చేయడం జరుగుతుందన్నారు.

శ్రీకాకుళం పట్టణం గునపాలెంకు చెందిన వాచ్ మెకానిక్ కె. చంద్ర శేఖర రావు మాట్లాడుతూ ప్రతి రూపాయి పొదుపు చేసి అగ్రీ గోల్డ్ లో రూ.18,450 కట్టానన్నారు. అగ్రీ గోల్డ్ కంపెనీ దివాళా తీసినట్లు తెలిసి డబ్బులు పోయింది అని షాక్ కు గురి అయ్యానని తెలిపారు. మీరు ముఖ్య మంత్రి గా అవ్వడం మా అదృష్టం. మా డబ్బు మాకు అందుతోందని అన్నారు. డబ్బులు రావడానికి ఎలా దరఖాస్తు చేయాలో తెలియక పోతే, వాలంటీర్ అంతా చేసి పెట్టారని సంతోషం వ్యక్తం చేశారు. పాద యాత్రలో మీరు మాట ఇచ్చారు. ప్రైవేట్ సంస్థ మూత పడగా డబ్బులు ఇచ్చే భాధ్యత ప్రభుత్వం తీసుకుంది. ఇది గొప్ప విషయం అన్నారు. మా కుమారుడికి అమ్మ ఒడి వచ్చిందని, జగనన్న కాలనీలో ఇంటి స్థలం వచ్చిందని చంద్ర శేఖర రావు పేర్కొన్నారు. ఇంటిని కడుతున్నానీ, ఆంధ్ర ప్రదేశ్ లో పుట్టడం ఆనందంగా ఉంది. మీరు కలకాలం ముఖ్య మంత్రిగా ఉండాలి. నా డబ్బు నాకు రావడం ఆనందంగా వుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా స్పీకర్ బాధితులకు లాంఛనంగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, శాసన సభ్యులు కంబాల జోగులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, పేరాడ తిలక్, అంధవరపు సూరి బాబు, మునిసిపల్ కమీషనర్ సి.హెచ్.ఓబులేసు, డిఎస్పీ కృష్ణ మూర్తి నాయుడు, అగ్రీ గోల్డ్ డిపాజిటర్లు తదితరులు పాల్గొన్నారు.ం

# సచివాలయాలను సందర్శించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డా. జి. సృజన ఎనిమిదవ జోన్ గోపాలపట్నం రోడ్, 1086477, 479 నంబర్ల సచివాలయాలను మంగళవారం సందర్శించారు. ఆ సందర్శనలో కమిషనర్ సచివాలయ సిబ్బంది హాజరు, వారి డైరీ, మూమెంట్ రిజిస్టర్, ప్రజలు పెట్టుకున్న అర్జీలను, సచివాలయంలోని వివిధ సేవలకు సంబంధించిన పోస్టర్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయాల వ్యవస్థను ప్రవేశపెట్టారని, వాటికి అనుగుణంగా కార్యదర్శి విధులు నిర్వర్తించాలని, విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, నిర్ణయించిన సమయానికే విధులకు హాజరు కావాలని, ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా సచివాలయంలో వివిధ సేవలకు సంబంధించిన సేవా పోస్టర్లను, కోవిడ్ నియంత్రణా నియమావళి పోస్టర్లను, సంబంధిత ప్రభుత్వ సేవల ఫోన్ నెంబర్లను ప్రదర్శించాలని, కార్యదర్శుల విధులపై బయటకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్లో ఏ విధంగా వ్రాసిఉందో అదే విధంగా డైరీలో వ్రాయాలని సూచించారు. సచివాలయాలకు స్టేషనరి అందినదా అని అడిగి తెలుసుకున్నారు. సచివాలయాలలో వ్యాక్సినేషన్ ఎంతమందికి వేశారు. ఇంకా ఎంతమందికి వేయాలని అడిగారు. వార్డు వాలంటీర్లను ప్రతీ ఇంటికి పంపి వ్యాక్సినేషన్ వేయించుకోని వారు ఉంటే వెంటనే వేయించుకోవాలని చెప్పి దగ్గరుండి వ్యాక్సిన్ వేయించాలని ఆదేశించారు.



*మహిళా సాధికారత దిశగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశం, అవగాహన కార్యక్రమాల్లో భాగంగా విశాఖ పర్యటనలో ఉన్న మహిళా చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తున్న విశాఖపట్నం పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ, ఈ చిత్రంలో దిశ ఇంచార్జి ఏసీపి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి ఉన్నారు.*



**కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు దంపతులను మంగళవారం సీతమ్మధార స్వగృహంలో ఉత్తర నియోజకవర్గం 26 వార్డు వైస్సార్సీపీ నాయకులు ఉగాది రవికుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పుష్ప గుచ్చేమ్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.**

## పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచండి

*- జివిఎంసి అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు*



విశాఖపట్నం :- పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు అన్నారు. మంగళవారం అయిదవ జోన్ నందు కంచరపాలెం లోని ఆర్.పి.పేటలో మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలను సందర్శించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు ఒకే ప్రదేశంలో ఉన్నప్పటికీ ప్రాథమిక పాఠశాల కంటే ఉన్నత పాఠశాలలో శుభ్రత తక్కువగా ఉందని, ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలని పరిశుభ్రంగా ఉంచాలని, రెండు మూడు రోజుల్లో మరలా పాఠశాలను సందర్శిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరును, విద్యార్థుల హాజరును పరిశీలించి విద్యార్థులు 50 శాతం మంది హాజరవుతున్నారని, నూరు శాతం విద్యార్థులు విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులకు తెలిపారు. జగనన్న కిట్లు పిల్లలందరికి పంపిణీ జరిగిందా లేదా అని ఆరా తీశారు. పాఠశాలలో కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, కరోనాపై పిల్లలలో అవగాహన పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి

- అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు

విశాఖపట్నం :- సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలని జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు మలేరియా అధికారులను ఆదేశించారు. ఎనిమిదవ జోన్ నందు 95వ వార్డు పరిధిలో వరలక్ష్మి నగర్, ఎస్. సి. కోలనీ తదితర ప్రాంతాలలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలను చైతన్య వంతులను చేసి వారికి మలేరియా పై అవగాహన పెంచాలని ఆదేశించారు. మలేరియా పై అవగాహన కార్యక్రమంలో పాల్గొని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు స్వయంగా తెలియజేశారు. మలేరియా సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి, మలేరియా పై తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. రోడ్లను, కాలువలను శుభ్రం చేసిన వెంటనే వ్యర్థాలను డంపింగు యార్డుకు తరలించాలని, ప్రధాన రహదారిరెండు వైపుల ఉన్న కాలువలలో చెత్త పేరుకు పోయి, వ్యర్థాలు కాలువకు అడ్డంగా ఉన్నాయని, వెంటనే వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. వార్డులో పందులు సంచారం అధికంగా కనిపిస్తుందని,వాటిని వెంటనే నిర్మూలించాలని వెటర్నరి సిబ్బందిని ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

# అగ్రిగోల్డ్ హామీని నిలబెట్టుకున్నాం



ఉంటాయని సీఎం పేర్కొన్నారు.

### గత ప్రభుత్వం కష్టజీవుల సొమ్మును కాజేసింది

అగ్రిగోల్డ్ సంస్థను నమ్మి చిన్న వ్యాపారులు నష్టపోయారని, ఆ సంస్థలో ఉన్న డబ్బంతా కష్టజీవులదేనని సీఎం జగన్ అన్నారు. గత ప్రభుత్వం కష్టజీవుల సొమ్మును కాజేసిందని తెలిపారు. అగ్రిగోల్డ్ స్కామ్‌కు కర్త, కర్మ, క్రియ గత ప్రభుత్వమేనని సీఎం తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న మనుషుల కోసమే అగ్రిగోల్డ్ స్కామ్‌మని, బాధితులకు ఒక్క రూపాయి చెల్లించలేదని సీఎం పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు మోసం చేస్తూ వచ్చిందని సీఎం జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూంమంత్రి సుచరిత మాట్లాడుతూ.. ప్రైవేట్ సంస్థ బాధితులకు న్యాయం చేసిన దాఖలాలు దేశంలో ఎక్కడా లేదని, గతంలో 300 మంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు సీఎం జగన్ అండగా నిలిచారని

తెలిపారు. రూ.20వేల లోపు డిపాజిటర్ల ఖాతాల్లో రూ.666.84 కోట్ల నగదు జమ చేస్తున్నారని, ఇప్పటికే రూ.10వేలలోపు డిపాజిటర్లకు రూ.238.73 కోట్లు చెల్లించారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో బాధితులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు మొదటి దశలో రూ.10 వేల లోపు డిపాజిట్‌దారులైన 3.40 లక్షల మందికి 2019లోనే రూ.238.73 కోట్లను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీంతో మొదటి, రెండో దశలో కలిపి మొత్తం 10.40 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం రూ.905.57 కోట్లు పంపిణీ చేసినట్లు అయింది. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ) ధర్మాన కృష్ణదాస్, ఉప ముఖ్యమంత్రి (గిరిజన సంక్షేమం) పాముల పుష్పశ్రీవాణి, హెూంశాఖ మంత్రి మేకతోటి సుచరిత , పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆర్ అండ్ బి మంత్రి ఎం శంకరనారాయణ, బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, డీజీపీ గౌతం సవాంగ్, సీఐడీ అడిషనల్ డీజీపీ పీ వీ సునీల్ కుమార్, హెూంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార విశ్వజిత్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరు.

## దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రైవేట్ కంపెనీ మోసం చేసి ఎగ్గొట్టిన సొమ్మును బాధితులకు అందించడం జరుగుతుంది



గుర్తించి సి .ఐ. డి. ద్వారా నిర్ధారించి గుర్తించడం జరిగిందన్నారు. ఏ ఒక్కరు మానసిక క్షోభకు గురికాకూడదని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఏ నాయకుడు చేయని విధంగా మన ముఖ్యమంత్రి ముందుకు వచ్చి నష్టపోయిన బాధితులకు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఒక ప్రవేట్ కంపెనీ చేసిన మోసాన్ని గుర్తించి వారికి సహాయం చేసేందుకు ఒక తండ్రిగా, అన్నగా అండగా నిలుస్తూ సహాయం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజెస్తున్నానన్నారు. ఏ చిన్న కష్టం వచ్చిన నేనున్నాను అని నిరూపిస్తున్నారని, పేద ప్రజలకు అన్ని రకాల అండగా నిలుస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ జిల్లాలో అగ్రిగోల్డ్ బాధితులకు సంబందించి 10వేలరూపాయల లోపు డిపాజిట్ చేసిన వారు 55,255 మంది (రూ 28,81,49,502/-లు ), 20 వేలరూపాయల లోపు డిపాజిట్ చేసిన వారు 39,305 (రూ 59,47,20,942/-)లు మొత్తం 94,560 మందికి నేడు రూ 88,28,70,444/- రూ లను వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ అగ్రిగోల్డ్ బాధితులకు చెక్కు ను అందజేసారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , డిప్యూటి మేయర్ జియ్యాని శ్రీధర్, క్రైస్తవ కార్పోరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ తదితరులు హాజరయ్యారు . అగ్రిగోల్డ్ బాధితుల మనో భావాలు, రావు అనుకున్న సొమ్మును తిరిగి ఇచ్చిన జగనన్న - పైడా రేవతి తాను రూ 18,000/- వేల రూపాయలను అగ్రిగోల్డ్ లో డిపాజిట్ చేసానని కంపెనీ మోసం చేయడంతో తనకు తన సొమ్ము రాదు అని ఆశలు వదులు కున్నానని అటువంటి సమయంలోమీకు అండగా నేనున్నానని జగనన్న ముందుకు వచ్చి చరిత్రలో లేని విధంగా తన సొమ్మును అందిస్తున్నందుకు తమ కుటుంబం రుణపడి ఉంటుందని విశాఖ హెచ్.బి.కాలనీకు చెందిన పైడా రేవతి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు . తాను ఎస్. హెచ్. జి. గ్రూపులో సభ్యురాలుగా ఉండి జగనన్న అందిస్తున్న పథకాలను తీసుకుంటున్నానని అదే విదంగా తన పిల్లలకు అమ్మఒడి వచ్చిందని హెచ్ .బి.కాలనీకు చెందిన పైడా రేవతి తెలియజేస్తున్నారు. మా కష్టాలను గుర్తించిన జగనన్న ఎల్లవేళ్లల మా గుండెల్లో నిలిచి ఉంటాడు పి.వి.వి.సత్యన్నారాయణ అనకాపల్లికి చెందిన పి.వి.వి.సత్యన్నారాయణ మాట్లాడుతూ తాను అల్యూమినియం కంపెనీలో చిరు ఉద్యోగిగా పని చేస్తూ తనకు వచ్చిన జీతంలో పిల్లల చదువులకు మరియు కుటుంబ అవసరాల నిమిత్తం అగ్రిగోల్డ్ లో రూ.20,000 /-ఫిక్సిడ్ డిపాజిట్ చేసానన్నారు. కంపెనీ చేసిన మోసంతో తన సొమ్ము ఇక తిరిగి రాదు అనుకుంటున్న సమయంలో మా ప్రియతమ ముఖ్యమంత్రి వై .ఎస్.జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకొని దేవుడులా మమ్మలను ఆదుకున్నారని, అందుకు ఆయనకు కృతజ్ఞతలను తెలియజేసుకుంటున్నానన్నారు.

# శ్రీవారి సన్నిధిలో గ్రేటర్ విశాఖ డిప్యూటీ మేయర్ కట్టుమూరి

*- వెంకన్న దీవెనలతో నగర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి*

*- పుట్టినరోజు సందర్భంగా శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్న డిప్యూటీ మేయర్ కట్టమూరి*



తిరుమల / తిరుపతి : కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి దీవెనలతో గ్రేటర్ విశాఖ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నారు.డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ జన్మదినోత్సవాన్ని పురస్క రించుకొని మంగళవారం కలియుగదైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని సకుటుంబ సమేతంగా దర్శించుకొనడమైనది. ఇందులో భాగంగా 48వ వార్డ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నీలి రవి కుటుంబ సభ్యులు శ్రీవారిని దర్శించుకున్నారు.



## విజయరామరాజు పేట వడ్డాది గ్రామ పంచాయితీలలో సుడిగాలి పర్యటన

విశాఖపట్నం : జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు మంగళవారం బుచ్చియ్యపేట మండలం విజయరామరాజు పేట వడ్డాధి గ్రామ పంచాయితీలలో సుడిగాలి పర్యటన చేసి గ్రామ సచివాలయాలు పి.హెచ్.సిలు, నాడు- నేడు పాఠశాలలు, మధ్యాహ్న బోజన తనిఖీ, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాల భవన నిర్మాణాలు, అంగన్ వాడి కేంద్రాల ను ఆకస్మిక తనిఖీ చేసారు. గ్రామ సచివాలయాలలో బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పని సరి అన్నారు. సిబ్బంది ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. లబ్ధిదారులకు ప్రతి అంశాన్ని వివరించి తెలియజేయాలన్నారు. స్పందనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబందిత కార్యాలయాలకు తెలియజేసి పరిష్కరించే విధంగా చూడాలన్నారు. పి.హెచ్.సి లలో వ్యాక్సినేషన్ ప్రక్రియను జాగ్రత్తగా అమలు జరిగే విదంగా చూడాలన్నారు. రైతు భరోసా కేంద్రం, సచివాలయాల భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబందిత సిబ్బందికి ఆదేశించారు. నాడు - నేడు పాఠశాలను సందర్శించి అక్కడ పిల్లలకు పెడుతున్న బోజన మెనూను తనిఖీ చేసారు. అక్కడ పని చేస్తున్న సిబ్బంది తప్పని సరిగా కోవిడ్ నిబంధనలను పాటిస్తూ మాస్కులను ధరించాలన్నారు. పాఠశాలలో చదువుచున్న విద్యార్థులను అనుమానిత లక్షణాలు కనిపిస్తే వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులు సామాజిక దూరాన్ని పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖి చేసి అక్కడ పరిస్థితులను పరిశీలించారు.

# అమరనాథ్‌కు వర్సిటీ డాక్టరేట్




వీసీ ప్రసాదరెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న అమర్‌నాథ్

ఏయూ : ఆంధ్ర విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి సూరాడ అమర్‌నాథ్‌కు వర్సిటీ డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి, ఆచార్య ఎన్‌విఇఎస్ మూర్తిల సంయుక్త పర్యవేక్షణలో 'డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ సమ్ ఎక్స్‌పెరిమెంటల్ టెక్నిక్స్ ఫర్ ఫ్రీ హ్యాండ్ స్కెచ్ బేస్డ్ అథంటికేటెడ్ సెక్యూరిటీ సిస్టమ్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి నుంచి మంగళవారం డాక్టరేట్ ఉత్తర్వులను అమరనాథ్ స్వీకరించారు.

## ఈ నెల 25 న గురుకుల పాఠశాల, కళాశాల ప్రవేశాలకు లాటరీ

పాడేరు : ఈ నెల 25న గురుకుల పాఠశాలలో 5వ తరగతి, కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో లాటరీ నిర్వహిస్తున్నట్లు డిడి విజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లాటరీలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు రావద్దని, లాటరీలో ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా అడ్మిషన్ కార్డు వివరాలు తెలియ జేయడం జరుగుతుందన్నారు. ఎంపిక కాబడిన విద్యార్థులు ఈ నెల 27న లిస్టును గురుకుల పాఠశాల, కళాశాల వద్ద ప్రదర్శిం చటం జరుగుతుందని గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు విజయ్ కుమార్ తెలిపారు.

## అప్పన్న ను దర్శించుకున్న ఐఎఫ్ఎస్ డిప్యూటీ డైరెక్టర్ హేమంత్ కుమార్



సింహాచలం : సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారంనాడుహేమంత్ కుమార్ ఐ ఎఫ్ ఎస్ డైరెక్టర్ ఫారెస్ట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సౌత్ స్టేట్స్ సతీసమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ ఈ ఓ సూర్యకల సాదర స్వాగతం పలుకగా ఆలయంలో పూజలు అనంతరం కప్పస్తంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. బేడా మండపంలో వీరికి వైధికులు వేద ఆశీర్వచనం పలుకగా అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## వైభవంగా శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారికి గరుడ సేవ



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారికి గరుడ వాహన సేవ మంగళవారం నాడు వైది కులు వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారిని గరుడు వాహనంపై అశీనులు గావించి ప్రత్యేక పూజలు జరిపి వాహనం పై ఊరేగించారు సేవలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా వైధికు లు మాట్లాడుతూ గరుడసేవ చేయించుకున్న భక్తులకు దోషాలు తొలగిపోయి ఆయురా రోగ్యాలతో చల్లగా ఉండేలా స్వామివారు దీవిస్తారు అని తెలిపారు. ఈ సేవలో 516 రూపాయలు చెల్లించి ఇందులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొనవచ్చు ని ఆ న్ లైన్లో సేవను చేయించుకున్న భక్తులకు లైవ్ లింక్ పంపించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## మూడు కేజీల గంజాయి పట్టివేత

గొలుగొండ : ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న మూడు కేజీల గంజాయిని పట్టుకున్నామని కేడిపేట ఎస్సై సూర్య నారాయణ తెలిపారు. మంగళవారం శరభన్నపాలెం జంక్షన్‌లో తమ సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా విజయవాడకు చెందిన ఉదయ్‌కుమార్ లంబసింగి ఏజెన్సీ ప్రాంతం నుంచి వ్యక్తిగత అవసరం కోసం కొనుగోలు చేసి మూడు కేజీల గంజాయిని స్కూటీలో తరలిస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. ఆ వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

# పన్ను చెల్లించని 37 వాహనాల పై ప్రత్యేక డ్రైవ్

## 31 లక్షల జరిమానా






విశాఖపట్నం : జీవిత పన్ను చెల్లించకుండా తిరుగుతున్న 37 వాహనముల పై కేసు నమోదు చేసి 31 లక్షలు జరిమానా విధించామని డి.టి.సి రాజ రత్నం తెలియజేశారు. ఇతర రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకొని మన రాష్ట్రంలో తిరుగుతున్న వాహనముల పై గత 4 రోజులగా బీచ్ రోడ్డు, గాజువాక ఇతర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లుగా తెలియజేశారు. ఈ తనిఖీలలో ప్రధానంగా అధిక ధరలు కలిగిన (High End cars) వాహనాల పై దృష్టి పెట్టినట్లుగా తెలియజేశారు. పన్ను చెల్లించని వాహనాల పై ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని తెలియజేశారు. ఈ తనిఖీలలో ఆర్‌టిఓ జయప్రకాష్, యంవిఐ లు కె.వి ప్రకాష్‌రావు, ఆర్.అనిల్, బి.రాజారావు, టి.వేణు గోపాల్ రావు, ఏ.యం.వి.ఐ లు శ్రీధర్, ఐశ్వర్య లక్ష్మి, అమృత గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలయాల ద్వారా పాఠకులకు మెరుగైన సేవలందిస్తాం



సబ్బవరం : గ్రంధాలయాల ద్వారా పాఠకులకు మెరుగైన సేవాలందిస్తామని పౌర గ్రంధాలయాల శాఖా సంచాలకులు ఎంఆర్.ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. స్థానిక శాఖా గ్రంధాలయాన్ని మంగళవారం గ్రంథాలయ సంచాలకులు సందర్శించారు. అయితే గ్రంధాలయాన్ని తనిఖీ చేసి రేకార్డులని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ గ్రంధాలయాల్లో పాఠకులకు మెరుగైన సేవాలందిస్తామన్నారు. సమాజం సర్వతోముఖా భివృద్ధికి కృషి చేస్తామన్నారుపాఠకులకు కావలసిన పఠన సామాగ్రిని సమకూరుస్తామన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎన్.రాధిక, గ్రంథాలయ అధికారి పీవీ రమణ, పైడిరాజు, పాఠకుల తదితరులు పాల్గొన్నారు.

## వడ్లపూడి లో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వినతి



గాజువాక : 87వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కలిసి వడ్లపూడి నిర్వాసిత కాలనీలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం వినతిపత్రం ఇవ్వటంజరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటుకు స్థానాన్ని కేటాయించే విధంగా కృషి చేస్తానని ఏం మాట్లాడితే కృషి కృషి చేస్తానన్నారు. అగ్రి గోల్డ్ బాధితులకు అండగా నిలిచిన నాయ కుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని, అగ్రి గోల్డ్ బాధి తులకు న్యాయం చేస్తామని పాదయాత్ర లో ఇచ్చిన మాటను నిజం చేసినం దుకు వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు సీఎం జగన్ మోహన్ రెడ్డికి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్సీపీ కార్యదర్శి ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు మార్పు శేషు, ముద్దపు దామోదర్, ప్రగడ శ్రీనివాస్, గిరాడ అప్పన్న, బోండా గోవిందరాజు, ప్రగడ రాము, గాలి ఆనంద్, దాసరి అప్పడు, ప్రగడ శంకర రావు,గొంట్ల శ్రీను, జాజులు శ్రీను, డబ్బాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సి సెంటర్ లో ఫిజియో థెరపీ సేవలు



భీమునిపట్నం : స్థానిక సి హెచ్ సి సెంటర్ లో నూతనంగా ఫిజియో థెరపీ యూనిట్ ప్రారంభిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టరు. దిద్దే సిద్దార్ధ కుమార్ తెలియజేసారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు లక్షా అరవై రెండు వేల రూపాయలతో ఫిజియో థెరపీ సామగ్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియో థెరపీ సేవలు అందుబాటులోకి రావడం ఇదే ప్రధమమని అన్నారు. ఫిజియో థెరపీ సేవలు పొందడానికి ప్రయివేటు ఆసుపత్రిలో వేలాది రూపాయలు చెల్లించవలసి వస్తున్నదని ఇది పేద వారికి ఎంతో భారంగా ఉందని అన్నారు. అయితే ప్రస్తుతం ఈ సేవలు అందుబాటులోకి రావడం వల్ల రోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. కొత్తగా భాద్యతలు చేపట్టిన ఫిజియో తెరపిస్ట్ డాక్టర్ గొట్టిపాటి శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆసుపత్రిలో అందుబాటులో కి వచ్చిన ఈ సేవలు అవసర మయిన రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుతం సరిగ్గా నడవలేని రోగులు, కాళ్ళు చేతులు పక్షావాతానికి గురైన వారికి సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇంకా మరిన్ని పరికరాలు త్వరలోనే అందుబాటులో కి రానున్నాయని వాటి ద్వారా మరిన్ని సేవలు అందజేయగలమని తెలిపారు. ఈ హేడ్ నర్స్ పి రమణమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ సత్యవతిమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన గోవింద్



పరవాడ : అనకాపల్లి ఎంపీ బీశెట్టి వెంకటసత్యవతి ని పరవాడ వైసీపీ సోషల్ మీడియా ఇంఛార్జి పల్లా గోవింద్ పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరము దుశాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొట్టా చిన్నా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ కు ఎంపికైన ప్రశాంతి విద్యార్థి




అచ్యుతాపురం : ఇన్ఫోసిన్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ లో మెకానికల్ తృతీయ సంవత్సరం చదువుతున్న శ్రీరంగ భరత్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. కళాశాల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ ఇన్ఫోసిస్ కంపినికు ఎంపికైన శ్రీరంగ భరత్ ను, అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాలకు చెందిన 35 విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు.

## కష్టంలో తోడుగా, నీడగా, కొండంత అండగా నిలుస్తున్న శివప్రసాద్



వనగల లక్ష్మయ్య

కొయ్యూరు : గత కొన్ని రోజులుగా సేవా దృక్ప దానికే వన్నెతేస్తు ఆపదలో ఉన్న వారికి అభయ హస్త మందిస్తూ ఆపద్భాంధవుడై అన్ని వేళలా ప్రజల క్షేమానికే పాటుపడుతున్న నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్. దీనిలో భాగం గా చింతపల్లి మండ లం కొమ్మంగి పంచాయితీ రింతాడ గ్రామానికి చెందిన వనగల లక్ష్మయ్య గత కొన్ని రోజులుగా కాలు సమస్యతో బాధపడుతూ సోషల్ మీడియా మాధ్య మం ద్వారా శివప్రసాద్ సహాయం కోరడంతో వెంటనే స్పందించి అప్పటికప్పుడు విశాఖ కేజీహెచ్ హాస్పిటల్‌కు చేర్పించి, హాస్పిటల్ సూపరిండెంటెంట్, డాక్టర్లతో మాట్లాడి లక్ష్మయ్య ఆరోగ్య స్థితిపై వివరాలు తెలుసుకొని, వారి కుటుంబానికి భరోసా కల్పించి అండగా నేనున్నాను అంటూ ఖర్చుల నిమిత్తం రూ.4500 రూపాయలు అందించి తనకున్న సేవ దృక్పధాన్ని మరో మారు చాటుకున్నారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయయన్నారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులు అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, శివ ప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సింహగిరి పై ఉచిత ప్రసాదం వితరణ ప్రారంభం



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో సింహగిరి పైఉచిత ప్రసాదం వితరణ మంగళవారం పునః ప్రారంభం చేశారు. గతంలో కోవిడ్ -19 వల్ల ఆగిపోయిన ఉచిత ప్రసాద పంపిణి కార్యక్రమాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

## 17 నాటుబళ్లు స్వాధీనం



గొలుగొండ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న 17 నాటు బళ్ళును స్వాధీనం చేసుకున్నామని కేడిపేట ఎస్సై సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం ఎస్సై తన సిబ్బందితో కలిసి రుచ్‌వాచ్ నిర్వహిస్తుండగా కొంగసింగి గ్రామం నుంచి కేడీపేట తరలిస్తుండగా మార్గమధ్యంలో ఇసుకతో వస్తున్న 17 నాటు బళ్ళును స్వాధీనం చేసుకున్నారు. నాటు బళ్ల యాజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead
స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ
Total No of Tenders :1 | Date: 23.08.2021

| S. No | Tender Notice No. | No of Works | Value of Works (ECV) | Down Loading Starting Date | Down Loading Ending Date | Last Date of Submi-ssion bid | Date of opening Tenders | Contact Phone No |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 'e' Procurement ShortTender Notice No.26/2021-22/EE-III/DB Dt:23-8-2021. 7 DAYS TENDER | 01 No. | Rs. 3.24 Lakhs | 24.08.2021 @02.00 PM | 03.09.2021 @02.00 PM | 03.09.2021 @ 03.00 PM | 03.09.2021 @ 04.00PM | 0891 2746302 |
| | 14 DAYS TENDER | 1 No. | Rs. 6.94 Lakhs | 24.08.2021 @ 02.00 PM | 07.09.2021 @02.00 PM | 07.09.2021 @ 03.00 PM | 07.09.2021 @ 04.00PM | |

Note: For any other details required in respect of above Tender Notice please contact EE-III, before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in
for COMMISSIONER
బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం

విజయభాను

## సంపాదకీయం

### ఏ రకంగా చూసినా మేలైనదే

సైకిల్ ఏ రకంగా చూసినా మేలైనదే. చౌకగా లభిస్తాయి. శరీరదారుఢ్యాన్ని పెంచుతాయి. బాలికలకు, మహిళలకు సాధికారత లభిస్తుంది. ప్రయాణం లో స్వతంత్రత ఉంటుంది. నిర్వహణ ఖర్చు ఉండదు. క్రీడాకారులు ఆసియా గేమ్స్, ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఉపయోగపడుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన వారికి సైకిల్‌తో అనుబంధం ఉంటుంది. నేను పెరిగిన ఒడిశాలోని రూర్కెలా అలాంటి అనుభూతిని ఇచ్చేదే. దాదాపు నలభయేండ్ల కిందటి ఆ జ్ఞాపకాలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. వానలో కాళ్లు దిగబడే బురద ప్రాంతాల్లో సైక్లింగ్ నాకిప్పటికీ గుర్తొస్తుంటుంది. సైకిల్‌పై నా తొలి దీర్ఘ ప్రయాణం ఒక పిక్నిక్ కోసం మిత్ర బృందంతో కలిసి 35 కిలోమీటర్లు వెళ్లడం. మా కాలేజీకి కూడా 15 కిలోమీటర్లు సైకిల్‌పై వెళ్ళేవాళ్ళం.

హైదరాబాద్‌లో సెటిలైన తరువాత పరిసరాల్లోని శామీర్‌పేట, ఫాక్స్ సాగర్, తుర్కపల్లి చెరువు, ఘట్‌కేసర్, నర్సాపూర్, లాల్‌గడి మలక్‌పేట తదితర ప్రాంతాల్లో సైకిల్‌పై పర్యటించడం మరిచిపోలేని గొప్ప అనుభూతి. నేను నా ఇంగ్లిష్ కవితల తొలి పుస్తకాన్ని (మూవింగ్ ఆన్..) తెచ్చినప్పుడు మూడునెలలపాటు ఆ ప్రదేశాలన్నింటినీ కలియదిరిగాను. అక్కడి పచ్చదనం మనిషిలోని భావుకుడిని తట్టిలేపేది.

ఈ కొవిడ్ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో నాకు మళ్ళీ సైక్లింగ్ కోరిక చెలరేగింది. లాల్‌గడి మలక్‌పేట పరిసరాల్లో తిరిగాను. ప్రణాళిక లేని, వేగవంతమైన నగరీకరణ తెచ్చిన దుష్ఫలితాలు నన్ను దిగ్భ్రాంతికి గురిచేశాయి. గ్రామాలు కూడా నగరాల వలెనే గందరగోళంగా మారిపోతున్నాయనిపించింది. సైకిళ్ల వల్ల గ్రామాలకు మళ్ళా పల్లెదనం తేవచ్చా అనే ఆలోచన కూడా కలుగుతున్నది. ఇది బంగారు తెలంగాణ సాధనకు దోహదపడుతుందా అనే ఆలోచన కూడా కలుగుతున్నది.

సైకిల్ ఏ రకంగా చూసినా మేలైనదే. చౌకగా లభిస్తాయి. శరీరదారుఢ్యాన్ని పెంచుతాయి. బాలికలకు, మహిళలకు సాధికారత లభిస్తుంది. ప్రయాణంలో స్వతంత్రత ఉంటుంది. నిర్వహణ ఖర్చు ఉండదు. క్రీడాకారులు ఆసియా గేమ్స్, ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఉపయోగపడుతుంది.

ఆఫీసుకు వెళ్ళడానికైనా, సంతోషం కోసమైనా పల్లెల్లో ఉన్నవారు సైకిళ్ళపై వెళ్ళే అవకాశం ఎందుకు ఉండకూడదు! ప్రతి ఊరిలో జనాభాకు అనుగుణంగా గ్రామ పంచాయితీకి కొన్ని సైకిళ్ళు కేటాయించాలి. వీటిని అందరూ వాడుకోవాలె. పొలం దగ్గరికి, బడికి పోయేవారు ఈ సైకిళ్ళను వాడుకోవచ్చు. సైకిళ్ళను మాత్రమే అనుమతించే ఆదర్శ గ్రామాలను తయారు చేసుకోవచ్చు. దీనివల్ల ఎన్నో లాభాలున్నాయి. రోడ్డు ప్రమాదాలుండవు. కాలుష్యం తగ్గుతుంది. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అసలే ఉండవు.

ఇదే వ్యూహాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి చిన్న, మధ్యస్థాయి పట్టణాలలో అమలు చేయవచ్చు. సైకిల్‌పై వెళ్ళడాన్ని ఒక ప్రశాంతమైన ప్రయాణంగా, ఫ్యాషన్‌గా మార్చాలి. తెలంగాణలోని పలు చిన్న మధ్యతరహా పట్టణాలలో మంచి రహదారులున్నాయి. కానీ ఇవి మెల్లగా ట్రాఫిక్ జామ్ వంటి గందరగోళంలోకి జారుకుంటున్నాయి. కాలేజీలు, పాఠశాలల చుట్టూరా ఉండే కొన్ని కాలనీలను సైక్లింగ్ జోన్స్‌గా ప్రకటించు కుంటే ఉపయోగం.

సైకిల్ ఎంత ఉపయోగకరమనేది పాశ్చాత్య దేశాలను గమనిస్తే అర్థమవుతుంది. డచ్ ప్రభుత్వం ఏటా 595 మిలియన్ యూరోలను సైక్లింగ్ కోసం ఖర్చు చేస్తున్నది. అంటే ప్రతి పౌరుడికి సగటున 35 యూరోలు వెచ్చిస్తున్నది. దీనివల్ల ఒక పౌరుడు సగటున ఏటా 912 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తున్నాడు. దీనివల్ల వైద్యం కోసం చేసే ఖర్చు 19 బిలియన్లు మిగులుతున్నవి. ఇది జీడీపీలో 3 శాతం. తెలంగాణ వంటి ప్రగతిశీల రాష్ట్రం కూడా సైకిల్ సంస్కృతిని పెంపొందిస్తే బాగుంటుంది.

నెదర్లాండ్స్‌లో సగానికి పైగా జనాభా సైకిళ్ళపై ప్రయాణిస్తారు. బెల్జియం, జర్మనీ, నార్వే, ఇంగ్లాండ్, స్వీడన్ తదితర దేశాలలో కూడా సైకిల్ ప్రాముఖ్యం కనిపిస్తుంది. భారత్ ఎప్పుడూ పోల్చుకునే చైనాలో కూడా సైకిల్ పోకడ ఉన్నది. ప్రపంచంలోకెల్లా ఎక్కువ సైకిళ్ళు ఉన్నది షాంఘైలోనే. కార్లకన్నా సైకిళ్ళ సంఖ్యే ఎక్కువ ఉంటుందంటే ఆశ్చర్యపోవలసిందేమీ లేదు. తెలంగాణ నుంచి ఒక అధికార బృందం ఈ దేశాలకు వెళ్ళి సైకిల్ ప్రయాణం కోసం ఏయే సౌకర్యాలు కల్పించాలి, దాని వల్ల ఎటువంటి సత్ఫలితాలు ఉన్నాయనేది అధ్యయనం చేయాలి.

ప్రపంచవ్యాప్త పోకడ నేపథ్యంలో సైకిల్ వ్యాపారం వృద్ధి చెందుతున్నది. ఈ రంగంలో తెలంగాణ ముందడుగు వేయవచ్చు. పలు సైకిల్ కంపెనీలు పదిహేను నుంచి ఇరవై శాతం మేర ధరలు పెంచాయి. సైక్లిస్టుల వస్తువులకు ఎంతో డిమాండ్ ఉన్నది.

# గత ప్రభుత్వంలో అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు దగా

**- జగన్ ప్రభుత్వంలో న్యాయం చేస్తున్నాం**

**- ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా సనపల రవీంద్రభారత్**



పూర్ణామార్కెట్ : గత ప్రభుత్వంలో అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు దగా చేసారని, సీఎం జగన్ ప్రభుత్వంలో న్యాయం చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా.సనపల రవీంద్రభారత్ పేర్కొన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ సనపల రవీంద్ర భరత్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు, అగ్రిగోల్డ్ బాధితులుగా మార్చి వారికి న్యాయం చేయకుండా రూపాయి రూపాయి కూడగట్టి డిపాజిట్ చేసిన వారి సుమారు మూడు వందల మంది ఉసురు తీసిన పాపం చంద్రబాబు నాయుడు కు తగిలింది అన్నారు, ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బాధితుల అందరికీ న్యాయం జరిగే విధంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారు అని అన్నారు అందులో భాగంగానే అగ్రిగోల్డ్ బాధితులకు రెండోవిడత చెల్లింపులు చేస్తున్నట్టు చెప్పారు.

20 వేల రూపాయలలోపు ఉన్న అగ్రిగోల్డ్ డిపాజిట్ దారుల ఖాతాల్లో 7లక్షల మందికి రూ 666.84 కోట్లు జమ చేయనున్న మా ప్రభుత్వంలో

ఇప్పటికే రూ 10 వేల లోపు డిపాజిట్ దారులకు రూ 238.73 కోట్లు చెల్లించిన సంగతి గుర్తు చేశారు అందుకు నిదర్శనంగా వాడ వాడలా నేడు అగ్రిగోల్డ్ డిపాజిటర్లు సంబరాలు జరుపుకుంటూ ముఖ్యమంత్రి జగన్ గారికి ధనయవాదములు తెలుపుతున్నారు అన్నారు.

ఈ సమావేశంలో స్టేట్ యూత్ సెక్రటరీ ఎమ్ రమేష్, స్టేట్ బిసి సెల్ సెక్రటరీ బెవర మహేష్, వైఎస్ఆర్ సీపీ నాయకులు బొడ్డిటి ప్రసాద్ పాల్గొన్నారు.



విశాఖపట్నం పార్లమెంటు లీగల్ సెల్ అద్యక్షులు గా నియమితులైన కరణం కృష్ణ కి శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట నియోజకవర్గం వైస్సార్సీపీ కి చెందిన వాన గోపి (ఎంపీటీసీ), పొన్నాడ విజయ్ (ఎంపీటీసీ), పాగోటి రాజప్పలనాయుడు (మండల వైస్సార్సీపీ అధ్యక్షులు), కొర్ను రాజారావు, చిన్నాల మురళి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్ప గుచ్చేమ్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## మెడికోవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నగర మేయర్




విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మెడికవర్ ఆసుపత్రి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మంగళవారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధిలోని గాంధీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మెడికవర్ ఆస్పత్రి యాజమాన్యం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సుమారు వైద్య శిబిరానికి 200 మందికి పైగా రోగులు వచ్చారని, ప్రతి ఒక్కరికి బి.పి, షుగరు, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి, రోగులకు తగిన వైద్య సలహా ఇచ్చారని తెలిపారు. ఈసందర్భంగా మెడికవర్ ఆస్పత్రి వైద్య సిబ్బందికి మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి నుండి బి. నాగరాజు, కె. ధర్మతేజ, రాకేష్, తేజ శ్రీ, సంధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

# ఓం నమో సింహగిరీశాయ

ఓం నమో సింహగిరీశాయ!
నమో ప్రహ్లాద వరదాయ!
నమో చందన దయానిధీ!
శ్రీ వరాహలక్ష్మి, నృసింహా!
సింహాద్రి! మీ దివ్య శ్రీ మంగళ,
శ్రీ ధృవ రూపాన్ని సందర్శించుటమంటే...
మేము అక్షయ సిరులతో... నిత్యం
పరంపరగా... తుల తూగటం
అప్పన్నా! నాడు మీరు 'అర్జునునకు'
ఉపదేశించిన శ్రీ భగవద్గీత చరమశ్లోక,
శరణాగత దివ్య వైభవం మీరు నిత్యం
మీ తొలి పావంచా వద్ద భక్తికోటికి 'ఉపదేశం'
గోవిందా! మీరు శ్రీ చందనోత్సవం నుంచి
మళ్ళీ శ్రీ చందనోత్సవం వరకూ నిత్యమూ 'పరి'వర్తనం'తో
ఈ లోకంలో ఏదీ శాశ్వతం కాదన్న విషయాన్ని
మీకు తత్వోపదేశం నిత్యమూ నిరంతరం.

...కవితా రచన
మహ్మద్ అబ్దుల్ అజీజ్

# పంచాంగం

మాసం : శ్రావణ; తిథి :తదియ సా.4.30; ఉత్తరాభాద్ర రా.10.04; వ.ఉ.7.02ల 8.42. **బుధవారం 25-08-2021**

**మేషం** : ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించ వలసి వస్తుంది. ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపి స్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి.

**వృషభం** : ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యో గులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది.

**మిథునం** : చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభి స్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి.

**కర్కాటకం** : ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం.

**సింహం** : మొండి బాకాయిలి వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు.

**కన్య** : నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అనుకూలిస్తాయి.

**తుల** : దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు.

**వృశ్చికం** : విద్యార్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొం దిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**ధనుస్సు** : వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయ కులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి.

**మకరం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యోగులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది.

**కుంభం** : కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు.

**మీనం** : కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కుకుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రదింపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభ పరిణామాలు ఎదుర్కుంటారు. స్త్రీలకు పనిభారం అధికం.

# దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు

## సంకీర్తన



**వేంకటాద్రి సమం స్థానం**
**బ్రహ్మాండే నాస్తి కించన వేంకటేశ**
**సమో దేవో న భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలి యుగ వైకుంఠమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయం భూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.

**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీనివాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు. వేంకటపతికి నిత్యోత్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధిపతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యాధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణదేవ రాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

శ్రీవారిని దర్శించుకునే భక్తులు ముందుగా క్షేత్రపాలకుడైన వరాహస్వామివారిని దర్శించుకోవాలని స్థల పురా ణంలో ఉంది. అలాగే స్వామి వారి దర్శనానంతరం... తిరు పతిలో పద్మావతి /బీబీనాంచారి/ అలివేలుమంగ అమ్మవారిని, గోవిందరాజస్వామి వారిని దర్శిం చుకోవాలి. తిరుమల గిరులలో ఉన్న పవిత్ర ఆకాశ గంగ.. పాపనాశనం.. వకుళమాత ఆలయం,, హాథీరాంజీ మఠం.. త్రిదండి జీయర్‌స్వామివారి మఠం.. వన్యప్రాణుల పార్క్.. వంటి ఆధ్యాత్మిక-పర్యాటక ప్రాశస్త్య మున్న ప్రాంతాల్ని దర్శించుకోవచ్చు. తితిదే బస్సు సర్వీసులతో పాటు ఆయా ప్రదేశాలకు ప్రైవేటు వాహ నాలూ అందుబాటులో ఉంటాయి. తలనీలాలు మొక్కు బడి ఉన్నవారు తప్పనిసరిగా స్వామివారి కల్యాణకట్ట వద్దనే తలనీలాలు సమర్పించాలి

**శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన వేళలు**



తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శన వేళలు ఒక్కోరోజు ఒక్కోవిధంగా ఉంటాయి. స్వామివారికి జరిగే నిత్య, వారపు సేవలను బట్టి ఆయా సమయాలను తితిదే నిర్దేశించింది. టిక్కెట్లను ముందస్తుగా అంతర్జాలం, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా విక్రయిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రంలోపు నిర్దేశించిన సమయంలోపు శ్రీవారిని దర్శించుకునే వేళలను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న సమయం టిక్కెట్టుపై ముద్రితమవుతుంది. ఈ సమయానికి మాత్రమే ఆలయానికి చేరుకోవడానికి వరుస వద్దకు రావాల్సి ఉంటుంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నిత్యం రూ.300 ధర వంతున 26వేల టిక్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 56 రోజులకు ముందుగా టిక్కెట్లను పొందే అవకాశం ఉంది. విశేష పర్వదినాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ల సంఖ్యను దేవస్థానమే తగ్గిస్తుంది.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం కృషి



అచ్యుతాపురం : మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని వైసిపి నాయకులు కోనా బుజ్జి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో జగ నన్న పాల వెల్లువ పై సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమం లో అధికారులు, వైసిపి నాయకులు మారిశెట్టి సూర్య నారాయణ, సర్పంచ్ లు దేశంశెట్టి శంకరరావు, సియాద్రి బుజ్జి, లాలం వాసు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల గురించి అవగాహన



భీమునిపట్నం : మహావిశాఖపట్నం నగర పాలక సంస్థ కమషనర్ వారి ఆదేశానుసారం, భీమిలి జోన్ పరిధిలో 3వ వార్డు రెల్లివీధి సామాజిక భవనం వద్ద సోమవారం నాడు జోనల్ కమిషనర్ ఎస్ వి రమణ ఆధ్వర్యంలో వార్డు సెక్రెటరీలకు ఏ .ఎన్. ఎం. లకు, ఆశ కార్యకర్తలకు సీజనల్ వ్యాధుల గురించి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు కోసం వర్క్ షాప్ నిర్వహించారు.. ఈ సమావేశంలో, జీవిఎంసి జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేటట్లు చూడవలసిన బాధ్యత మన అందరికీ ఉందని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వారికి ఏ విధంగా అవగాహన కల్పించాలి అనే విషయంపై చర్చించారు. రాబోయే 3నెలలు చాలా జాగ్రత్తగా ప్రతీ సెక్రెటరీ తమకు కేటయించిన పరిధిలో ప్రజలు ఎటువంటి సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఇంటింటి అవగాహన, సర్వే చేయాలని తెలియజేశారు. సమావేశంలో వార్డు స్పెషల్ ఆఫీసర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా ఇన్స్పెక్టర్ మరియు ఇతర జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ సెంటర్ వెంటనే పూర్తి చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్



అనంతగిరి : విశాఖపట్నం జిల్లా, అనంతగిరి మండలం పెదకోట పంచాయతీ కి చెందిన వేలమామిడి గ్రామం లో పది సంవత్సరాలు క్రితం ప్రాధమి ఆరోగ్య కేంద్రం. పినకోట.కు అనుసంధానం తో వేల మామిడి గ్రామం లో సబ్ సెంటర్ నిర్మాణం చేపట్టి పూర్తి చేయకుండానే మధ్యలో నిలిపివేశారు,సమస్య ను అధికారులు దృష్టిలో పెట్టిన ఫలితం శున్యం అని ఆవేదనను వేళ్ళుబుచ్చారు. ఈ యొక్క సబ్ సెంటర్ పూర్తి చేసినట్లు అయితే సుమారుగా 10నుండి 15గ్రామాలకుచెందిన గిరిజనులు కి వైద్య సేవలు చేరువ అవుతాయాన్నివెంటనే అధికారులు, నాయకులు స్పందించి బిల్డింగ్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన %ఎ%. లక్ష్మణ్ రావు,స్థానిక పంచాయతీ వైసీపీ నాయకురాలు కవిత మరియు నీడ్స్ సంస్థ ప్రతినిధులు ఆర్. లక్ష్మణ్, యస్. దేముడు, పి. మురళీకృష్ణ డిమాండ్ చేశారు. వీరితో పాటు స్థానిక గ్రామ పెద్దలు,మహిళా సంఘాల లీడర్స్ పాల్గొన్నారు.


## పత్రికా ప్రకటన

**AP31BY 0005 నెంబరుగల MARUTI SUZUKI SX4 ZDI వాహనము రిపేర్ నిమిత్తమై మా సర్వీస్ సెంటర్ లో ఇచ్చి చాలా రోజులైనను ఆ వాహనమును విడుదల చేసుకొని వెళ్ళుట జరుగలేదు. దాని నిమిత్తం ఈ వాహనము యొక్క యజమానిలేదా Hypothecator, Financier వారు తగిన ఆధారిత పత్రాలతో 15 దినముల లోపల మమ్మల్ని సంప్రదించి మాకు చెల్లించాల్సిన బిల్లు మరియు ఇతరత్రా రుసుములు చెల్లించి ఆ వాహనములు విడుదలచేసుకొని వెళ్లవలెను. లేనిచో ఆ వాహనములు స్క్రాప్ నకు అమ్మివేయబడును.**

**ఇట్లు,**

**JAYABHERI AUTOMOTIVE PRIVATE LIMITED**
**D.NO.51-17-2, N.H-5,**
**KRANTHINAGAR,**
**NEAR SATYAM JUNCTION,**
**VISAKHAPATNAM- 53013**
**CONTACT No:7337395592**


**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 166/2020**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Galuwaka Branch, Visakhapatnam ...Disputant**
**AND**
**Reddy Naidu Babu & Others ...Opponents**

**OPP-6 : Gurugubelli suresh, s/o. Rama Rao, Hindu, Aged 30 years, R/o D.No.3-2-84, Laxmi Naidupeta Amudalavalasa Post, srikakulam Dist.**

**NOTICE**

Please take notice that the above named Disputat has instituted the above Dispute against you recovery of Dispute amount with subsequent interest and costs' and the Hon,ble Court order notice to you through this publ cation' Hence you are here by Noticed to appear in the above court at District Registrar of Chits/Arbitrator, 6th Floor, Udyog Bhavan, Vuda Complex, Siripuram, Visakhapatnam, in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **08-09- 2021 at 11.00 A.M** in default of your apPereance on that day the Dispute will be heard and determined in Your absence.

**Adjournment Date : 08-09-2021**

**N. PYDI RAIU,**
**P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

# ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి , రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చిత్ర పటాలకు పాలాభిషేకం



భీమునిపట్నం : అగ్రిగోల్డ్ లో డిపాజిట్ చేసి మోసపోయిన బాధితులు ఏ ఒక్కరూ గతంలోలా మానసిక క్షోభకు గురికాకూడదని, పాదయాత్రలో, మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం డిపాజిట్ దారులకు చెప్పినట్లుగా చెల్లింపులు చేస్తూ అగ్రిగోల్డ్ భాదితులకు జగనన్న భరోసా నేడు డిపాజిటర్లకు రూ.666.84 కోట్లు చెల్లింపుతో ఇప్పటివరకు రూ.20వేల వరకు డిపాజిట్ చేసిన మొత్తం 10.40 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు జగనన్న ప్రభుత్వం పూర్తి మొత్తం రూ.905.57 కోట్లు. ఇచ్చిందని అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగిన సందర్భంగా జీవీఎంసీ భీమిలి జోన్ 1వ వార్డ్ కార్పొరేటర్అక్కరమాని. పద్మావతి రామునాయుడు ఆధ్వర్యంలో స్థానిక తగరపువలస జంక్షన్ లో దివంగత మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్. రెడ్డి మరియు రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాసరావు చిత్ర పటాలకి పాలాభిషేకం చేశారు. అక్కరమాని.పద్మావతి రామునాయుడు మాట్లాడుతూ ఇది పేద ప్రజల మేలు కోరే మనసున్న ప్రభుత్వం అని తెలిపారు. జగనన్న, అవంతి శ్రీనివాసరావు ఇద్దరు కూడా పేద ప్రజలు యొక్క సంక్షేమం, అభివృద్ధి పాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ లు ఉప్పాడ.నాగేశ్వరరావు ,జీ.వి రమణ, సీనియర్ నాయకులు అక్కరమాని, చిన్నబాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిరి విజయకుమార్, వివిధ వార్డ్ అధ్యక్షులు చింతగుంట. శివ, జీరు శ్రీనివాస్ రెడ్డి, ఠాగూర్, కుంచపు. శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే రెండవ వార్డ్ , మూడు, నాలుగు, వార్డ్ లలో కూడా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్. రెడ్డి మరియు రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాసరావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమం లో ఎస్. కరుణాకర్ రెడ్డి,ఎస్.భాస్కర్ రెడ్డి, ఎస్.వంశీ కృష్ణా రెడ్డి, మైలపల్లి షణ్ముఖ రావు, వి.కొండబాబు, అర్.ప్రభాకర్ నాయుడు, కె. రామ సూరప్పడు, ఎ.ప్రకాష్, నాలుగవ వార్డ్ కార్పొరేటర్ డి.కొండబాబు, రాములప్పడు తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని మడమ తిప్పని వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి

## జివియంసి మేయర్ గోలగాని హరివెంకట కుమారి



విశాఖపట్నం : మాట తప్పని మడమ తిప్పని వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని జీవీఎంసీ మేయర్ గోలగాని హరివెంకట కుమారి అన్నారు.మంగళవారం జీవీఎంసీ 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలిచి దాదాపు ఐదు వందల కోట్లు జమచేసిన జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతాపూర్వకంగా అయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేయర్ గోలగాని హాజరై పాదయాత్ర సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం వైఎస్ జగన్ మోహన్రెడ్డి వారి ఖాతాల్లో నగదు జమ చేస్తూ ఆదుకుంటున్నారని కొనియాడారు. కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ....

ఒక ప్రైవేటు సంస్థ ప్రజలను మోసం చేస్తే ప్రభుత్వం ఆదుకున్న పరిస్థితులు ఎక్కడా లేవని ఒక్క జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే ఆదుకుందన్నారు.డిపాజిట్ దారులను ఆదుకునేందుకు సీఎం జగన్ మొదటి విడతలో 240 కోట్లు విడుదల చేస్తే రెండవ విడతలో రూ.500 కోట్లు బాధితులకు అందచేశారన్నారు.జగన్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం కార్పొరేటర్లు విల్లూరి భాస్కర రావు, ఉరికూటి నారాయణ, మహమ్మద్ సాదిక్,చెన్నా జానకిరామ్ మరియు వార్డు వైసీపీ నాయకులు,కార్యకర్తల నినాదాల మధ్య జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అక్షయ పాత్ర ఫౌండేషన్ సహకారంతో దాదాపు రెండు వందల మందికి నిత్యావసరాలను మేయర్ చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమం యావత్ జై జగన్ నినాదాలతో మార్మోగి పోయింది.

# అగ్రిగోల్డ్ బాధితులకు నష్టపరిహారం పంపిణీ పట్ల హర్షం

## - 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

## -ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ హరి వెంకట కుమారి



విశాఖపట్నం : ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి రాజ్య సభ సభ్యులు వి విజయ సాయి రెడ్డి, నగర వైసీపీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాలు మేరకు రూ. 20,000 లోపు అగ్రిగోల్డ్ బాధితుల కు పరిహారం చెల్లింపు కార్యక్రమం పూర్ణ మార్కెట్ దుర్గమ్మ గుడి వద్ద మంగళవారం జరిగింది. అగ్రిగోల్డ్ బాధితులకు ఆశరా పరిహారం ఇచ్చిన శుభ సందర్భంగా లబ్ది దారులు అందరూ జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం సీఎం జగన్ చిత్రం పటానికి పాల అభిషేకం చేశారు. 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి హాజరయ్యారు. ఆమె చేతుల మీదుగా లబ్ధిదారులకు పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు వైసీపీ ప్రభుత్వం న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డిదే నని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్పొరేటర్లు 32 వార్డు కందుల నాగరాజు, 39వ వార్డు మహమ్మద్ సాదిక్, 29వ వార్డు వూరికూటి నారాయణ రావు, 37 వార్డు చెన్నె జానకి రాము, మాజీ కార్పొరేటర్ ఉమా మహేశ్వర రావు, 31 వార్డు అధ్యక్షుడు బత్తిన నాగరాజు, 39 వార్డు ప్రెసిడెంట్ సూరడ తాతరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE ADDL. FAMILY JUDGE AT : VISAKHAPATNAM**
**F.C.O.P.1235/2020**

Between :
Smt. Kanakala Rajeswari …Petitioner
And
Sri Kanakala Adinarayana …Respondent

**NOTICE**

**To,**
**The Respondent :**
**Sri Kanakala Adinarayana,**
S/o. late Yerrayya, Hindu, aged 55 years,
R/at. D.No.15-336/1, Lakshmi Nagar F-Block, Gopalapatnam rural, Prahladapuram, Visakhapatnam-27.

Please take notice that the above F.C.O.P.1235/2020 filed by the petitioner against the respondent, under section 18 and Hindu Adoption and Maintenance Act., and the matter stands posted to **01-09-2021** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **01-09- 2021 at 10:30 A.M** in the above Court to answer all mater al questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
**G. JAYA BABU**
Advocate
Visakhapatnam.
**Cell : 9000257290**

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.104/2020**

Between :
Bank of Baroda,
Murali Nagar Branch, Visakhapatnam,
rep. by its Authorized Signatory … Plaintiff
And
Nekkanti Srilakshmi … Defendant

**SUMMONS**

To, **The Defendant :**
**Smt. Nekkanti Srilakshmi,** W/o. Sri N. Ganesh, Hindu, aged 34 years, R/at. D.No. 24-1-5, MIG-1/3, Vinayaka Nagar, Near Pump House, Pedagantyada, Gajuwaka, Visakhapatnam-26.

Please take notice that the plaintiff filed the above suit against you for recovery of an amount of Rs.8,97,281-87ps and for subsequent interest @ 9.05% p.a., with monthly rests from the date of filing of the suit till the date of realization. The above matter stands posted to **21-09-2021** and on that day you should appear either in person or through Advocate at **10:30 A.M** before the Hon'ble Court, failing which the matter will be decided in your absence.

(By Order)
**D.D.M & Co**
**A. Srinivas & N.S. Mohan**
Advocate for the Plaintiff
**Visakhapatnam.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 162/2020**

**BETWEEN:**
**M/s.Kapil Chits lXosta; Pvt. Ltd,**
**Waltair Branctr, Visakhapabram ...Disputant**
**AND**
**Pandava Hema & Others ...Opponents**
**OPP- 5 : Gandham Venkata Satya Prasad, S/o. Narayana Rao, Hindu, Aged 31 years, R/o.D.No. 1 0-3 6-88-12 I 1, Vivekananda Veedhi, Kancharapalem, Visakhap atanam.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against you recovery of Dispute amount with subsequent interest and costs, and the Hon'ble Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court at District Registrar of Chits/Arbitrator, 6ft Floor, Udyog Bhavary Vuda Complex, Siripuram, Visakhapatnam, in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **08-09-202l, at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 08-09-2021**

**N. PYDI RAIU,**
**P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 165/2020**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Gopalapatnam Branch, Visakhapatnam ...Disputant**
**AND**
**Sri. Dupparthi Venkata Ramana & Others ...Opponents**
**OPP-3: Puli Rama Krishna S/o Kurmayra, Hindu, Aged 56 years, R/o. D.No.58-8 -101/2, Railway Quarters, Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against you recovery of Dispute amount with subsequent interest and costs, and the Hon'ble Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court at District Registrar of Chits /Arbitrator, 6th Floor, Udyog Bhavary Vuda Complex, Siripuram, Visakhapatnam, in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **23-09-2021 at 11.00 A.M** in default of your appereance on tha day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date 23-09-2021**

**N. PYDI RAJU,**
**P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

# పరవాడలో సీఎం జగనన్నకు పాలాభిషేకం






పరవాడ : పరవాడ గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలిచి రూ.10,000 నుండి రూ.20,000 లోపు డిపాజిట్లు ఉన్న 7లక్షల పైచిలుకు అర్హులైన బాధితులకు పారదర్శకంగా నేడు దాదాపు రూ.667 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆదేశాలు మేరకు పరవాడ సంతబయలు వద్ద ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు పది రూపాయలు నుండి వందల రూపాయల వరకు కష్టపడి సంపాదించుకున్న దానిని అగ్రిగోల్డ్ అనే సంస్థలో దాచుకుంటే అగ్రిగోల్డ్ డైరెక్టర్లు, యాజమాన్యం ప్రజలను మోసం చేసి కొన్ని వేలకోట్ల రూపాయలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేసిన విషయం విదితమే, అయితే అప్పటి టిడిపి ప్రభుత్వం అదికారంలో ఉండి ఆ ఆస్థులను దాచుకోని దోచుకుందామని సతవిదాల ప్రయత్నించారు. మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి వాటిని తూచ తప్పక అమలు చేసిన వారు ఎవరైనా ఉన్నారు అంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి కేఅ మాట దక్కుతుందని తెలియజేసారు. అగ్రిగోల్డ్ బాదితులు అత్మహత్యలు చేసుకుంటే చేతులు ఎత్తేసి ఆ ఆస్థులను దోచుకునేందుకు చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ సతవిదాల ప్రయత్నం చేశారని అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పక నీతి నిజాయితీ చిత్తశుద్ధితో పేదల కళలను సాకారం చేసి వారి కల్లలో ఆనందాన్ని నింపి వారికి రావలసిన డబ్బును ప్రభుత్వమే ఇవ్వడం గొప్ప విషయమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో....

పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాసట కమిటీ చైర్మన్ పైల హరీష్,పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజశేఖర్, బొంది అచ్చిబాబు, మండల వ్యవసాయ కమిటి చైర్మన్ కోన రామారావు, రావాడ ఎం.పి.టి.సి అభ్యర్థి బంధం నగేష్ ,సోషల్ మీడియా ఇంచార్జి పల్లా గోవింద్, పంచాయతీ కార్యదర్శి అచ్చుత రావు, అగ్రిగోల్డ్ లబ్దిదారులు, వాలంటీర్లు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూల్ కళాసీలకు జీతాలు పెంచుతూ బోర్డులో నిర్ణయం

## విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి, పోర్ట్ ట్రస్టీ బిసిహెచ్ మసేన్



విశాఖపట్నం : విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ లో పనిచేస్తున్న పూల్ కళాసీలకు జీతాలు పెంచుతూ సోమవారం జరిగిన పోర్ట్ బోర్డ్ సమావేశంలో నిర్ణహించడం జరిగిందని విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి, పోర్ట్ ట్రస్టీ బి సిహెచ్ మసేన్ మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. పూల్ కళాసీలకు జీతాలు పెంచాలని గత బోర్డు సమావేశంలో ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వెంటనే స్పందించిన ఛైర్మన్ ఓ కమిటీని వేసి విధివిధానాలు రూపొందించి తదనుగుణంగా కళాసీలకు జీతాలు పెంచుతూ నిర్ణయం చేయడం యూనియన్ విజయంగా ఆయన అభివర్ణించారు. వేజ్ రివిజన్ అగ్రిమెంట్ ప్రకారం లోకల్ అలవెన్స్ పెంచలేదన్న అంశాన్నీ బోర్డు మీటింగ్ లో ప్రస్తావించగా ఇందుకు ఓ కమిటీ వేస్తున్నట్టు చైర్మన్ హామీ ఇచ్చారని మసేన్ తెలిపారు.పోర్ట్ ఉద్యోగులు కోవిడ్ కారణంగా స్వహతగా ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స చేయించుకున్న వారు బిల్ సబ్మిట్ చేస్తే పోర్టు రూల్ ప్రకారం కొంత అమౌంట్ ను ఇవ్వటానికి సమావేశంలో అంగీకరించారని పేర్కొన్నారు. అలాగే ఎంప్లాయిస్ విఆర్ఎస్ కోసం చర్చించగా అవకాశం మేరకు వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు ఛైర్మన్ ఆదేశాలు జారీచేశారన్నారు.

మన పోర్ట్ ఎంప్లాయిస్ కు అనారోగ్య కారణాల వల్ల మన జిజిహెచ్ నుంచి ప్రైవేట్ హాస్పిటల్స్ కు రిఫరల్ చేయునప్పుడు ప్రస్తుతం ఉన్న గది అద్దెను అవకాసంను బట్టి 50% మేరకు పెంచుతామని తెలియజేశారు.

జిజెహెచ్ హాస్పిటల్ ను ప్రైవేటైజేషన్ చేస్తామని నిర్ణయాన్ని మసేన్ వ్యతిరేకించగా ప్రస్తుతానికి ఆ నిర్ణయాన్ని యాజమాన్యం వెనక్కు తీసుకొంది. విదినిర్వహణలో మృతి చెందిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకపోడం అన్యాయమని ప్రశ్నించగా వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకొంటామని ఛైర్మన్ తెలిపినట్టు మసేన్ పేర్కొన్నారు.

## ప్రతి కార్యాలయంలోను

# అంతర్గత ఫిర్యాదుల విభాగం ఉండాలి

**-ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ**



గాజువాక : పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నివారించడానికి ప్రతి కార్యాలయం లోను అంతర్గత పిర్యాదుల విభాగం ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. స్థానిక ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మంగళవారం అంతర్గత ఫిర్యాదులు విభాగ ఏర్పాటు, పనిచేసే విధానంపై, సంబంధిత చట్టాలపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తు.... వేధింపు లను సమర్థవంతంగా ఆపాలని, వేదింపులకు పాల్పడ్డ వారికి శిక్షలు కఠి నంగా ఉండాలని అన్నారు. అందుకు మహిళల హక్కుల పై పోరాడే వారంతా ఏకం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సదస్సుకు ఆంధ్ర విశ్వవిద్యాలంనుంచి మహిళా అధ్యయన కేంద్ర సంచాలకులు డాక్టర్ పి.ఉషారాణి అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు పారిశ్రామిక ప్రాంతం నుండి జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిని ఇ.పి.యస్, భాగ్యలక్ష్మి, సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు టి.తమన్నా, ఇ.హెబి ప్రశస్థ, బి జ్యోత్స్న, లక్ష్మి, ఎం. కరుణ కుమారి పాల్గొన్నారు. భాగ్యలక్ష్మి ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకులను సమన్వయ పరచగా, విద్యార్థి నులు సదస్సు నిర్వహణకు వలంటీర్లుగా వ్యవ హరించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మిని, విద్యార్థి నిలను, ఆంధ్ర విశ్వవిద్యాలయ అధ్యా పకులు, సెయంట్ ఆన్స్ యాజమాన్యం, జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధి కారిణి వై.అనసూయ దేవి, వి.అంజలీదేవి తదితరులు అభినందించారు.

# రంపచోడవరం ఐటీడీఏ పీఓపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్




పాడేరు : రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివాసీలను అంటరాని వారిగా చూపే ప్రయత్నం చేసిన రంపచోడవరం ఐటీడీఏ పీఓపై తక్షణమే చర్యలు చేపట్టాలని టిడిపి శ్రేణులు మాజీ మంత్రి నివాసంలో నిరశన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను హరించరాదని, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఆందోళన చేసిన ఆదివాసి మహిళా నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, ఆమెతో ఉన్న పలువురు ఆదివాసి నాయకులను తూర్పుగోదావరి జిల్లా, రంపచోడవరం ఐటీడీఏ పీఓ ప్రవీణ్ ఆదిత్య సోమవారం చర్చలకు పిలిచి నేలపై కూర్చోబెట్టి ఆదివాసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా పోలీసులతో నిర్బంధించి, అవమానించి చర్చలు జరపకుండా గెంటివేయడం చాలా దుర్మార్గమైన చర్యని, ఈ బాధ్యతారహితమైన అహంకారం, నియంత, వింత వైఖరిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎస్టీ కమిషన్, ఎం.పీ, ఎమ్మెల్యేలు, గిరిజన శాఖ మంత్రి తక్షణమే స్పందించి పివోపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై హ్యూమన్ రైట్స్ కమిషన్ కు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాకూరు వెంకటరమణరాజు, తామర్ల సత్యనారాయణ, టిడిపి నేతలు కూడా వెంకటరావు, సుమన్, మత్యకొండంనాయుడు, త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ డిపాజిట్‌దారులు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం



విశాఖపట్నం : పాదయాత్రలో, ఎన్నికల మేనిఫెస్టోలో మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, జనహృదయనేత, వైఎస్ జగన్మోహన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలోలో భాగంగా, అగ్రిగోల్డ్,సంస్థలో డిపాజిట్ చేసి మోసపోయిన డిపాజిట్ దారులకు రెండోదశ 20వేల లోపు, నష్టపరిహారాన్ని అందజేసిన సందర్భంగా వైసీపీ, వార్డుఅధ్యక్షులు నీలాపుసర్వేశ్వరారెడ్డి , వార్డుపార్టీ కార్యాలయం నందు అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులతో కలసి జగన్నన్న చిత్రపటానికి పాలాభిషేకంనిర్వహించారు అనంతరంకార్యక్రమంలో మాట్లాడుతూటీడీపీ అధికారంలోవున్నప్పుడు వారిపట్ల నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించినప్పటికి, వైసీపీ ప్రభుత్వంవారి కష్టార్జితంతో కూడబెట్టుకున్న సొమ్మును వారికిఅందజేసిచరిత్రలో నిలిచిందనిఅన్నారు. కరోనాసమయంలో ఆర్ధికంగారాష్ట్రంఅనేక ఇబ్బందులు ఎదురైనప్పటికి, పేదల పక్షాన నిలిచిన జననేత మన జగన్నన్న అనిఅన్నారు.పేద బడుగు,బలహీనవర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుంటే, ఓర్వలేని ప్రతిపక్షనాయకులు తప్పుడుమాటలు పలకడం సిగ్గుచేటని అన్నారు.కార్యక్రమంలో అధికసంఖ్యలోఅగ్రిగోల్డ్ బాధితమహిళలు,వైసీపీ నాయకులు కార్యకర్తలు, సుధా,.తాతారావు , సూర్య రావు, శ్రీనివాస్ రెడ్డి చిట్టిబోయిన శివ చి ల్లా వేణుగోపాల్ గోవింద్ అప్పారావు , అనిల్ పాల్గొన్నారు.

# రెండో విడత వైయస్ఆర్ ఆసరా



అనంతగిరి : గ్రామీణ పేదరిక నిర్మలన సంస్థ వైయస్ఆర్ ఆసరా పథకం క్రింద రెండో విడత అర్హ త పొందిన స్వయం సహాయక సంఘులు మరియు సభ్యులు జాబితా సోషల్ అడిట్ నిమిత్తం మండలం లో గుమ్మకోట పంచాయతీ సర్పంచ్ పాగి అప్పారావు కి వై.యస్. ఆర్ ఆసరా సోషల్ అడిట్ లిస్ట్ వెలుగు సిబ్బంది వి.ఓ.ఏ లు కాదూరి రవి, గత్తుం స్వామి, ఎలాగరపు సూర్య దేముడు అందచేయడం జరిగింది. అనంతరం మొత్తం పంచాయతీ లో 49సంఘాలు ఉన్నాయి అందులో 46సంఘాలు కి ఆసరా డబ్బులు రు,1990,509రూపాయలు పంచాయతీ కి రావడం చాలా సంతోషం ని 3సంఘాలు కి అప్పు లేక పోవడం తో రాలేదు తెలియచేయడం జరిగింది సంఘం లో ఉండే ప్రతి మహిళా కి ఆసరా కోసం తెలియచేయాలి ని ప్రభుత్వ పథకాలు ఎక్కువ మీ వి.ఓ.ఏ లు సి.సి ల ద్వారా ప్రజల్లో చేరుఔతుంది ని పంచాయతీ లో నా వంతు సహాయ సహకారం అందిస్తాను ని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కన్నయ్య వార్డ్ మెంబెర్స్ మహిళ లు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



విజయనగరం : ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయనగరం జోనల్ చైర్ పర్సన్ గా నియమితులయిన శ్రీమతి జి బంగారమ్మ అన్నారు. ప్రజా రవాణా శాఖ, వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ, విజయనగరం కొండ వెలగడ గ్రామంలో ఉన్న ఆమె నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆర్ దేవారాజులు, జి.శ్రీనివాసరావు శాలువాతో ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా బంగారమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో నమ్మకం తో ఈ పదవి ఇవ్వడం జరిగింది అని ఆమె పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో తాను శక్తి వంచన లేకుండా పని చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ముఖ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు వి.జయరావు, ఉపాధ్యక్షుడు ఎ.వి.వి.సత్య నారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి జి.పి.రావు, కోశాధికారి డి.పూర్ణచంద్రరావు, స్థానిక జడ్పీటీసీ జి.సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు పైబడిన వారికి

# వ్యాక్సిన్ కార్యక్రమం విజయం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా అన్నవరం గ్రామంలో మంగళవారం 18 ఏళ్లు దాటిన వారికి వ్యాక్సినేషన్ కార్యక్రమం మంగళవారం అన్నవరం గ్రామ పంచాయతీ సచివాలయం1 నందు, స్థానిక దేవస్థానం హైస్కూల్ నందు స్దానిక గ్రామ సర్పంచి శెట్టిబత్తుల.కుమార్ రాజా ప్రారంభించారు.ఇప్పటి వరకు 45 ఏళ్లు దాటిన వారికి వ్యాక్సినేషన్ కొనసాగుతుండగా మంగళవారం 18-45 ఏళ్ల వయస్సు వారికి కూడా వ్యాక్సినేషన్ ను వేసారు.ఈ వ్యాక్సిన్ కార్యక్రమం ఎంపిహెచ్ఓ రమేష్,హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో సుమారు 504 మందికి వ్యాక్సిన్ వేసారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు వరలక్ష్మి,భవాణి,గణికుమారి మరియు ఆశా వర్కర్లు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి

## రూ.1,00,116/- విరాళం



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న నిత్యాన్న దాన పధకానికి తూర్పు గోదావరి జిల్లా కాకినాడ కు చెందిన కిల్లాడ.లక్ష్మి రూ.1,00, 116/- విరాళ మును దేవ స్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో డిశంబరు 17వ తేదీన అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా పిఆర్వో కొండలరావు దాతలను అభినందించారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు అండగా సీఎం జగన్

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



మాకవరపాలెం : ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మంగళవారం మాకవరపాలెం బస్టాండ్ వద్ద అగ్రిగోల్డ్ బాధితులతో కలిసి ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి బాధితులకు న్యాయం చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి బడ్జెట్‌లోనే రూ.26కోట్లు కేటాయించారన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం చేయడం దారుణం



గాజువాక: పోరాటంతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రం ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నడం దారుణమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రోడ్డు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఉక్కు నిర్వాసితుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని దుర్మార్గమైన ఆలోచన అని అన్నారు. నేటికి 193 రోజులనుంచి అఖిలపక్ష యూనియన్లు, పరిరక్షణ కమిటీ, అలాగే, నిరుద్యోగ యువకులు 193 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతున్న పరిస్థితులలో విశాఖ ఉక్కు నిర్వాసితుల కొరకు ఒక ఆడహాక్ కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా ఉద్యమాలు చేసి ఉక్కు నిర్వాసితు లకు న్యాయం చేసే విధంగా అన్ని నిర్వాసితుల కాలనీలలో అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని శాసనసభ్యులు నాగిరెడ్డి అన్నారు. గతంలో ఉన్న ఉక్కు నిర్వాసితుల కమిటీ రద్దు అయినందువలన ఇప్పుడు ఉన్న అడహాక్ కమిటీ ద్వారా ఉక్కు నిర్వాసితులకు అలాగే ఆర్ కార్డ్ ఉన్న ప్రతి నిరుద్యోగికి మనం న్యాయం చేసే విధంగా కృషి చేయాలి తప్ప, కమిటీ పేరు చెప్పుకొని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ఉద్యమంలో ఉన్న నాలుగు నిర్వాసితుల గ్రామాల నాయకులను భాగస్వామ్యులుగా చేసి కమ్యూనికేషన్ ఇవ్వాలని నాగిరెడ్డి అన్నారు.

ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి గాజువాక నియోజకవర్గం ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి, మార్డుపూడి పరదేశి, 65 వ వార్డు కార్పొరేటర్ కేబుల్ మూర్తి, గొందేశి వెంకటరమణారెడ్డి, కొయ్య భారతి, నక్క వెంకట రమణ,గొందేశి పైడి రెడ్డి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి(బుజ్జి ),చిత్రాడ వెంకటరమణ, గొందేశి సత్య రావు, పిట్ట రెడ్డి, తోకాడ అప్పారావు, గోరుసు సత్యం, కంటి ముచ్చు గుర్రన, అండి బోయిన అప్పారావు, ములకలపల్లి ఈశ్వరరావు, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్,ధర్మపురి చక్రి,కాకినాడ సింహాచలం, బొడ్డ గోవింద్, గొందేశి రాము,శివ, హంజురు దీపక్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పరిశ్రమను ఆదుకోవాలి

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి

భీమునపట్నం : రాష్ట్రంలో మత్స్యపరిశ్రమ రోజురోజుకు కుదేలవుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ఆర్థిక సంక్షోభానికి అడ్డుకట్ట వేసి ఆదాయం తెచ్చే వనరుల జాబితాలో మత్స్య పరిశ్రమ ఉండేదని, కానీ నేడు అనేక కారణాలు వలన మత్స్య పరిశ్రమ కుదేలయి తీవ్ర ఆవేదనలో మత్స్యకార్మికులు, మరబోట్ల యజమానులు ఉన్నారని అన్నారు.

డీజిల్ ధరలు విపరీతంగా పెరగడం, మత్స్య సంపదకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడం కరోనా కారణంగా రవాణా వ్యవస్థకు బ్రేక్ పడటంతో ఏ కంపెనీలు కూడా మత్స్య సంపదను కొనడానికి ముందుకు రాకపోవడం మరబోట్ల కోసం యజమానులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి, ఒక్కొక్క బోటుకు 8 మంది వేటకు వెళ్ళేవిధంగా ప్రణాళిక తయారు చేసుకుంటారని అన్నారు. అదేవిధంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుండి నెల్లూరు జిల్లా తడ మండలం వరకు ఉన్న మత్స్యకారులు తీవ్రమైన వత్తిడికి గురవుతున్నారని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద వేలల్లో మరబోట్లు, సాంప్రదాయ బోట్లు ఉన్నాయని, వీటికారణంగా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభించసమే కాకుండా ప్రభుత్వానికి కూడా ప్రథమ ఆదాయ వనరుగా ఉండేదని అన్నారు. కానీ నేడు కరోనా కారణంగా మత్స్య పరిశ్రమ కుదేలవడం, డీజిల్ ధరలు ఆకాశ నంటడం వలన మత్స్య కార్మికులు, మరబోట్ల యజమానులు, సాంప్రదాయ మత్స్యకారులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితికి వచ్చారని గంటా నూకరాజు అన్నారు. రాష్ట్రంలో సగానికి పైగా మరబోట్ల వేటకు వెళ్లకుండా జెట్టికే పరిమితమయ్యాయని, ప్రభుత్వం మత్స్య పరిశ్రమను ఆదుకొని మరబోట్ల యజమానులు, సాంప్రదాయ మత్స్యకారులు, మత్స్య కార్మికులు రోడ్డున పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు.



శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో శ్రావణ మాసం సందర్భంగా జరుగుచున్న కుంకుమార్చనలు మరియు లక్ష్మీ హెూమంలో మంగళవారం ప్రత్యక్షంగా 22 మంది మరియు పోస్టల్ ద్వారా 14మంది ఉభయ దాతలు పాల్గొనుట జరిగినది.



విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు 56 వ వార్డు స్లాంమ్ క్లియరెన్స్ లో భాగంగా దయానంద్ నగర్ , ముచ్చుమాంబ కాలనీ నందు ఏపి.టిడ్కో ద్వారా చేపట్టిన ఇల్లు నిర్మాణ పనులను వివిధ దశలో ఉన్నాయి అని బ్లాక్ ల వారీగా పరిశీలించారు. అలాగే దయానంద్ నగర్ నందు జీవీఎంసీ ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్ మరియు సచివాలయం నీ సందర్శించారు, అక్కడ ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు, స్థానికులకు మెరుగైన సేవలందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ పెరగడం రాజశేఖర్ గారు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవనం పూర్తి చేయాలని గిరిజన మహిళలు డిమాండ్



అనంతగిరి : విశాఖపట్నం జిల్లా, హుకుంపేట మండలం, దుర్గం పంచాయతీ కి చెందిన సరస పాడు గ్రామం లో అంగన్వాడీ భవనం లేక చాలా అవస్థలుపడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.పదిసంవత్సరాలు క్రితం అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణం చేపట్టి పూర్తి చేయకుండా మధ్యలో వదిలేసారని సమస్య ను పలుమార్లు విన్నవించిన మా గోడు పట్టించుకునే నాథుడే లేడని భాదను వెళ్ళభచుకున్నారు.మండలానికి చిట్టచివరి గ్రామం కావడం వల్ల అధికారులు ఇటు నాయకులకు మమల్ని పట్టించుకోవడం లేదని చిన్నబోయరు, పిల్లలు చదువు లికి ఆటపాటలకు, అంగన్వాడీ సరుకులు నిల్వ చేయుటకు చాలా ఇబ్బందికరంగా ఉందని ఇకనైనా నాయకులు, అధికారులు మధ్యలో నిలిచి పోయిన అంగన్వాడీ బిల్డింగ్ ను పూర్తి చేసి మాకు న్యాయం చేయాలనీ పిల్లలు తల్లిదండ్రులు చేతులు జోడించి వేడుకుంటున్నారు.

# పేడాడ ఆతిథ్యాన్ని స్వీకరించిన మహిళ కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ



మాధవధార : రెండు రోజుల విశాఖ పర్యటనలో భాగంగా నగరానికి చేరుకున్నా మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ కు వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి తన నివాసానికి సాదరంగా ఆహ్వానించారు. ఈ మేరకు పేడాడ రమణికుమారి అందించిన ఆతిథ్యం స్వీకరించారు. ముందుగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కాసేపు వాసిరెడ్డి పద్మ ముచ్చటించారు.



# పది మందిలో స్ఫూర్తి నింపండి

## - థర్డ్ వేవ్లో కూడా సహకరించండి - విశాఖ రేంజ్ డీఐజీ ఎల్ కేవీ రంగారావు, ఎస్పీ దీపికా

## - విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవిడ్ సేవకులకు పురస్కారాలు



విజయనగరం : మానవత్వానికి మాతృ దేవత మథర్ దెరిస్సాను స్ఫూర్తిగా తీసుకుని పేదవారికి సేవలందించిన ప్రతి ఒక్కరూ మరో పది మందిలో సేవా స్ఫూర్తిని నింపాలని విశాఖ రేంజ్ డిఐజీ ఎల్ కేవీ రంగారావు పిలుపునిచ్చారు. ఆర్థికంగా అవకాశం లేని పేదవారైనా సాటి వారికి సేవ చేయాలన్న దృక్పథం నేటి యువతలో కలగడం శుభపరిణామం అన్నారు. కోవిడ్ సెకండ్ వేవ్ లో అధికార యంత్రాంగంతో పాటు శ్రమించి ఫ్రంట్ లైన్ వారియర్స్ గా వివిధ రూపాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టిన ఎన్జీవోలు, స్వచ్ఛంద సేవకులకు విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రెవెన్యూ ఫంక్షన్ హాల్ లో కోవిడ్ సేవా పురస్కారాలను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఐజీ రంగారావు ఆహుతులనుద్దేశించి మాట్లాడారు. సేవో పరమో ధర్మ అంటారు..అంటే పరుల మంచిని కోరుకోవడమనేది మానవతామూర్తుల లక్షణమని అన్నారు. చాలా మంది అనుకుంటారు కానీ ఈ యూత్ ఫౌండేషన్ యువకులు ఒకరు డ్రైవర్, ఒకరు కానిస్టేబుల్, ఒకరు సోషల్ వర్కర్ గా ఉంటూ ఈ స్థాయిలో సేవలందించడం అభినందనీయమని అన్నారు. మనం ఏ స్థాయిలో ఉన్నాం, ఎంత సంపాదిస్తున్నామన్నది ముఖ్యం కాదు, మన మనసు ఎంత మంచిగా ఉన్నదన్నది ముఖ్యం అన్నారు. సేవ చేయాలన్న లక్ష్యం వారికి వారి స్థితి గతులు వారికి అడ్డంకి కావని అన్నారు. కోవిడ్ విజృంభన అధికంగా ఉన్న సమయంలో సుమారు 260 కోవిడ్ బాధిత మృతులకు అంతిమ సంస్కారాలు చేయడం చాలా గొప్ప విషయం, అభినందనీయమన్నారు. యూత్ ఫౌండేషన్ యువకులు చేసిన మంచిని పది మందికి తెలిసేలా చేస్తే మంచి పెరుగుతుందన్న ముఖ్య ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. సేవకు ప్రతిరూపం మథర్ తెరిస్సాను స్ఫూరిగా తీసుకొని పేద వాళ్ళైనప్పటికీని, ఆదాయ మార్గాలు లేనప్పటికీనీ పేదల కోసం, అవసరమైన వారికి సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మరో పది మంది సేవకులను తయారు చేసి దీన్ని ఒక మతంలా ముందుకు తీసుకు వెళ్లాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ ఎం దీపికా పాటిల్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సేవలందించిన జిల్లా ప్రజలను ఆదుకోవడం అభినందనీయమని అన్నారు. యూత్ ఫౌండేషన్ చేసిన సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. థర్డ్ వేవ్ రాకూడదని కోరుకుంటున్నానని, వచ్చినా ఎదుర్కోవడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు. స్వచ్ఛంద సేవకులు అవసరమైన వేళ తమ సేవలను అందించాలని పిలుపునిచ్చారు. మరో విశిష్ట అతిధి పౌర వేదిక జిల్లా అధ్యక్షుడు బీశెట్టి బాబ్జి మాట్లాడుతూ యూత్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను వివరించారు. డీఐజీ రంగారావు ఈ జిల్లా ప్రజలకి, యూత్ కి మంచి స్ఫూర్తి ప్రదాత అని ప్రశంసించారు. అనంతరం యూత్ ఫౌండేషన్ ఫౌండర్ షేక్ ఇల్తమస్, అధ్యక్షుడు అంబులెన్స్ శివ, సామాజిక సేవకుడు ఇప్పలవలస గోపీ అతిథులకు ఉచిత సత్కారం చేసి జ్ఞాపికలను అంద చేశారు. అతిధులు వారు ముగ్గురిని అభినందించి సత్కరించారు. అనంతరం డీఐజీ రంగారావు చేతుల మీదుగా సుమారు 70 స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సేవకులకు దుశ్శాలువలు కప్పి , కోవిడ్ సేవా పురస్కారాలను అందచేశారు. ఈ కార్యక్రమాన్ని సిడబ్ల్యూసి బెంచ్ మెంబర్ పి చిట్టిబాబు, జర్నలిస్ట్ జైరాజ్ నడిపించారు. పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## వాల్మీకి సమస్య పరిష్కారానికి కృతజ్ఞతగా

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మినిని సన్మానించిన

## పాడేరు నియోజకవర్గ వాల్మీకి ఉద్యోగ సంఘాలు, వాల్మీకి పౌర సంఘాలు





పాడేరు : షెడ్యూలు ప్రాంతంలోని స్కూల్ అడ్మిషన్ల లో ఉప తెగ వాల్మీకి కనపడకపోవటం వలన తలెత్తిన సమస్యపై వెనువెంటనే స్పందించిన పాడేరు ఎమ్మెల్యే శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు గిరిజన సంక్షేమ శాఖమంత్రి వర్యులు శ్రీమతిపాముల పుష్పశ్రీవాణిని కలిసి , సమస్యను మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్ళి, సమస్య తీవ్రతను తెలియజేసి తక్షణమే సమస్యను పరిష్కరించ వలసినదిగాలి కోరారు , ఆపై వెంటనే జిల్లా విద్యా శాఖాధికారి వారితో మాట్లాడి వెంటనే ఆన్ లైన్లో తలెత్తిన సమస్యను పరిష్కరించ వలసినదిగా ఆదేశించటంతో సమస్య పరిష్కారం కావటం తెలుసుకున్న పాడేరు నియోజకవర్గం లోని వాల్మీకి ఉపాధ్యాయ సంఘాలు, వాల్మీకి పౌర సంఘాల ప్రతినిధులు, వాల్మీకి యువజన సంఘాలు పాడేరు ఎమ్మెల్యే శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి చేసిన కృషికి కృతజ్ఞతగా నేడు అనగా, పాడేరులో ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం వద్ద, పాడేరు ఎమ్మెల్యే శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి నిఘనంగా సన్మానించారు.

# రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పెంచాలి



కొయ్యూరు : కొయ్యూరు మండలం దొడ్డవరం నుండి ముకుడుపల్లి వరకు మంజూరు అయినా రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పెంచాలని, రెండు చోట్ల ఘాట్ రోడ్డు కావడంతో ఆయా ప్రదేశాల్లో తారు రోడ్డుకి ఇరువైపులా సిసి ర్యాంప్ నిర్మించాలని, చౌడుపల్లి సమీపంలో నిర్మిస్తున్న మిని కలవర్టుని రెండు తూరలతో ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయి కాస్త మినీ కల్వర్టుకే మరోకటి అదనంగా వేసి మూడు తూరలు వేసి స్లాబ్ కల్వర్టు నిర్మించాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు. లేదంటే వర్ష కాలంలో రెండు వాగులు కలిపి ఒకటై పెద్ద వాగుగా పొంగు పొర్లుతుంటుందని, దీంతో రెండు ప్రస్తుతం నిర్మిస్తున్నవి వర్షా కాలంలో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని చౌడుపల్లి, ముకుడుపల్లి గ్రామాల ప్రజలు కలిసి ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, అధిక దిగుబడులకు సూచనలు



విశాఖపట్నం : వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో నూతన సాంకేతిక పరిజ్ఞానము వినియోగించుట, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, అధిక దిగుబడులకు సూచనలు, తదితర అంశాలపై చర్చించి నపుడే రైతులు వ్యవసాయం ద్వారా లాభం పొందగలరని ఆ దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున సూచించారు. మంగళవారం కలెక్టరు వ్యవసాయ అనుబంధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

ఈ సందర్భముగా కలెక్టరు ఇ-క్రాప్ బుకింగ్ గురించి మాట్లాడుతూ రైతులు అందరూ తప్పని సరిగా ఇ-క్రాప్ తో శతశాతం నమోదు అయేట్లుగా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ లక్ష్యాలను సాధించాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు వారి ప్రగతిని తప్పని సరిగా వై.ఎస్.ఆర్. యాప్ లో నమోదు గావించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మంచి సేవలు అందించాలన్నారు. గిరిజన రైతులకు ఆధునిక వ్యవసాయ పద్దతులపై అవగాహన కలిగించాలన్నారు. కొత్త రైతు బజార్ల ఏర్పాటుపై తగు చర్యలు తీసుకోవాలని మార్కెటింగు శాఖ ఉపసంచాలకుల ఎ డి ని ఆదేశించారు. అదే విధముగా పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ, సెరికల్చర్, మత్యశాఖ అధికారులను వారి కార్యక్రమాలపై సమీక్షించారు. గ్రామ సెక్రటేరియట్ స్థాయిలో వివిధ శాఖలకుల్ల సిబ్బంది ఉన్నారని, వారి ద్వారా రైతులకు మంచి సేవలు అందించాలని, అధికారులు తప్పకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం .వేణుగోపాల్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి లీలావతి, మత్యశాఖ జెడి పి.లక్ష్మణరావు, ఉద్యానవన శాఖ జెడి రామకృష్ణ, పశువర్ధక శాఖ జెడి గోపీ కుమార్, ఎస్ ఇ ఇరిగేషన్ సూర్యకుమారి, పిడి ఎ.పి.ఎం.ఐ.పి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ కేసులు నమోదు అవ్వకుండా చర్యలు చేపట్టండి

## - జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం :- నగరంలో డెంగ్యూ కేసులు నమోదు అవకుండా తగు చర్యలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన మలేరియా సిబ్బందిని ఆదేశించారు.

మంగళవారం ఆమె 3వ జోన్ నందు 18వ వార్డు పరిధిలోని ఎంవిపి లోని ఫిషర్మెన్ కోలనీ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఫిషర్మెన్ కోలనీలో డెంగ్యూ కేసు నమోదైన ఇంటికి వెళ్లి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆ ఇంటి చుట్టూ 200 మీటర్ల వరకు స్ప్రేయింగు చేయించాలని, డెంగ్యూ కేసులు నమోదు అవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాటి వ్యాప్తిని నివారించాలని ఎఎంఒహెచ్ ను, వెటర్నరి డాక్టరును ఆదేశించారు. వార్డు సచివాలయ హెల్త్ కార్యదర్శులు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు మలేరియా సిబ్బందితో ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని, ఇంటి గోడపై సందర్శించినట్లు వారి సంతకం పెట్టాలని ఆదేశించారు. రోడ్డుపైన, బహిరంగ ప్రదేశాల్లో చెత్త అధికంగా పడుతుందని, చెత్త పడకుండా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోలనీలో రోడ్లు, కాలువలు శుభ్రంగా ఉంచాలని, వెనువెంటనే వ్యర్థాలను డంపింగు యార్డుకు తరలించాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డా. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, 3వ జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, కార్య నిర్వాహక ఇంజినీర్లు చిరంజీవి, సుధాకర్, ఎం. శ్రీనివాస్, బయాలజిస్ట్ దొర, ఎఎంఒహెచ్ డా. రమణమూర్తి, శానిటరీ సూపర్వైజర్ జనార్దన రావు, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'మహిళా సాధికారత దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం'

## మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ



విశాఖపట్నం : మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులను పూర్తిస్థాయిలో అరికట్టడానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖ మహిళలతో చర్చాగోష్టి ని ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ తెలిపారు. నగరంలోని

హోటల్ మేఘాలయలో మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ నేతృత్వంలో 'మహిళా సాధికారత దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం' అంశంపై చర్చాగోష్టి కార్యక్రమం జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన పద్మ మాట్లాడుతూ మహిళా సాధికారత మధ్యతరగతి, ఉన్నత స్థాయి వాళ్లకు మాత్రమే పరిమితం కాకుండా, కింద స్థాయి పేద మహిళలకు తెలియజేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న హింస, ఆధిపత్యం గురించి వారు చెప్పుకునే విధంగా ఉండాలన్నారు. మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలని, అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆమె సూచించారు. మహిళల అణచివేతను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్ వారికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబంలో గ్రామంలో మహిళకు రక్షణ కలిగేలా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న గృహ హింస, సైబర్ నేరాలు, తదితర వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియజేయాలన్నారు. దిశ యాప్ ద్వారా రాష్ట్రంలో సాధికారత ఏ విధంగా మహిళలకు చేకూరుతుందో గమనించాలని తెలి పారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు మహిళా సాధికారత గుర్తిం చాలన్నారు. ఆస్తి హక్కు చేకూరడం ద్వారా మహిళలకు స్వాలంబన చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. గతంలోని, ఇప్పటికీ వచ్చిన మార్పులు గమనించి, మహిళా సాధికారత గురించి చర్చిస్తున్నామని తెలిపారు. మహిళకు ఆపద వస్తే అందరూ అండగా నిలబడాలని కోరారు. జివిఎంసి మేయర్ గొలగాని హరివెంకట కుమారి మాట్లాడుతూ వైయస్సార్ చేయూత ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు ముఖ్యమంత్రి జగన్ ఆర్థిక ధైర్యాన్ని ఇస్తున్నరన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ఉప ముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రితో పాటు నామినేటెడ్ పదవులు మహిళలకు అధిక సంఖ్యలో జగన్ కేటాయించారన్నారు. కళాశాలలో విద్యార్థినిలపై జరుగుతున్న దాడులను ఎలా ఎదుర్కోవాలో తర్ఫీదు ఇవ్వాలన్నారు. మహిళా పక్షపాత ప్రభుత్వంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలిచారని అనకాపల్లి ఎంపీ సత్యవతి తెలిపారు. మహిళలను దేవతలుగా పూజించే దేశంలో వారిపై దాడులు జరగడం అన్యాయమన్నారు. దీనిని గుర్తించే ముఖ్యమంత్రి జగన్ దిశ చట్టాన్ని రూపొందించి ఆమోదానికి పార్లమెంటుకు పంపించారని తెలిపారు. తల్లిదండ్రులు చిన్ననాటినుండే పిల్లలకు మహిళల పట్ల గౌరవం కలిగేలా పెంచాలన్నారు. ఒకప్పుడు రూ.10 లక్షలు రుణాలు ఇస్తే, జగన్ ప్రభుత్వ హయాంలో రూ. 20 లక్షలు ప్రత్యేక ప్యాకేజీని మహిళలకు అందిస్తున్నారన్నారు. ఆర్థికంగా వెనకబడటం వల్ల సరైన పౌష్టికాహారం లేక ఎంతోమంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని, జగనన్న గోరుముద్ద వంటి పథకాల ద్వారా నాణ్యమైన ఆహారం అందుతుందని తెలిపారు. కార్పొరేటర్ గుడివాడ అనూష మాట్లాడుతూ మహిళలు అన్ని విధాలుగా పోరాడి హక్కులను సాధించు కోవాలని తెలిపారు. ప్రభుత్వం నుండి అందే పథకాలపై మహిళలకు అవగాహన ఉండాలన్నారు. ముఖ్యంగా మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడేట్టు చూడాలని కోరారు. ఈ చర్చాగోష్టిలో మహిళా కమిషన్ సభ్యులు కే సత్యవతి, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ పి. ఉష, ఏయు మహిళా విభాగం డైరెక్టర్ రావూరు. సుయిజ్, ప్రాజెక్ట్ డైరెక్టర్ సీతామాలక్ష్మి, వైసీపీ మహిళా విభాగం నాయకులు పేడాడ రమణకుమారి, విశాఖ పార్లమెంట్ జాయింట్ సెక్రెటరీ పలివేల ఈశ్వరి, ఎసీపీ హర్షిత చంద్ర, చైర్పర్సన్ కె రమాదేవి, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, న్యాయ వాదులు, మహిళా కార్పొరేటర్లు, మహిళా ప్రముఖులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత తోనే సామాజికాభివృద్ధి...



మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ పేర్కొన్నారు. ఏపీ ఉమెన్ కమిషన్,ఛైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ ఆధ్వర్యంలో జరిగిన మహిళా సాధికారత సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో స్త్రీ పురుషులు అందరూ సమానమే అన్నారు. విద్య ఉపాధి లో కూడా పురుషులతో సమానంగా స్త్రీలకు అవకాశాలు కల్పించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని పేర్కొన్నారు. దిశ యాప్ తో పాటు మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని పథకాలు ఆంధ్రప్రదేశ్ లో అమలు అవుతున్నాయన్నారు. పలు రంగాల్లో నిష్ణాతులైన మహిళలతో సమావేశం ఏర్పాటు చేయడాన్ని కొనియాడారు.

# జివిఎంసి లో ఎటువంటి ఉద్యోగ నియామకాలు జరుపుట లేదు

## - మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో ఎటువంటి డ్రైవర్స్, సూపర్వైజర్సు ఉద్యోగ నియామకాలు జరుగుట లేదని మంగళవారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. జివిఎంసిలో క్రొత్తగా డ్రైవర్లకు, సూపర్వైజర్లకు ఉద్యోగ నియామకాలు జివిఎంసి జరుపుట లేదని మేయర్ తెలియ పరిచారు. డ్రైవర్లు, సూపర్వైజర్లు నియామకాలు జరుగుతున్నాయని కొంతమంది వ్యక్తులు నిరుద్యోగులను మోసం చేస్తూ వారికి ఉద్యోగాలు ఇప్పిస్తామని సొమ్ములు వసూలు చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి మోసాలకు గురికావద్దని మేయర్ పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలిపారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసినట్లయితే వారిపై నేరుగా పోలేసు కేసు నమోదు చేసుకోవచ్చని, ఈ విషయమై నిరుద్యోగులు మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని మేయర్ తెలిపారు.

# భవిష్యత్ అవసరాల కోసం అగ్రిగోల్డ్ ను ప్రజలు నమ్మరు

- బాబు హయాంలో నిలువునా ముంచేశారు
- అగ్రిగోల్డ్ బాధితుల తో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కెకె రాజు



అక్కయ్యపాలెం : 20 వేల రూపాయలు లోపు డిపాజిట్ ఉన్న అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధితుల ఖాతాల్లో నేరుగా మంగళవారం జమ చేయడం తో కృతజ్ఞత గా జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ మరియు 44 వార్డు కార్పొరేటర్ బాణాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం షాదీఖానా కళ్యాణ మండపంలో అగ్రిగోల్డ్ బాధితులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నెడ్ క్యాప్ ఛైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ కాయకష్టం చేసి రూపాయి, రూపాయి కలిపి కూడా పెట్టికొని వారి భవిష్యత్ అవసరాలకోసం ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో అగ్రిగోల్డ్ అనే సంస్థలో దాచుకుంటే అగ్రిగోల్డ్ డైరెక్టర్లు, యాజమాన్యం ప్రజలను మొసం చేసి కొన్ని వేలకోట్ల రూపాయలు తమ స్వార్ధ ప్రయేజనాల కోసం దుర్వినియోగం చేసి బోర్డు తిప్పేసారు. అయితే అప్పటి అదికారంలో టిడిపి ప్రభుత్వం అయా అస్థులను దాచుకోని దోచుకుందామని సతవిదాల ప్రయత్నించారే తప్ప ప్రజలకు ఆ సొమ్ము ఎలా తిరిగి ఇద్దామని ఆలోచన చేయలేదని అన్నారు.

మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు పాదయాత్రలో అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిపై దృష్టి పెట్టారని వార్డు వాలంటీర్ ద్వారా, సచివాలయం ద్వారా సర్వే చేయించి డిపాజిట్లు వేసిన అగ్రిగోల్డ్ బాధితుల ఖాతాలో నేరుగా నగదును ప్రభుత్వం తరఫున జమ చేయడం జరిగిందని అన్నారు.

ఇంత మంచి ముఖ్యమంత్రి ప్రపంచ చరిత్రలో ఎవరూ ఉండరని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాస్, అభిబ్, సీతారామ్, గోపి, వెంకట్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కె కె రాజుని అభినందించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ ముస్లిం పెద్దలు



సీతమ్మధార : నెడ్క్యాప్ ఛైర్మన్ గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన సందర్భం గా కె కె రాజు ని విశాఖ ఉత్తర నియోజకవర్గం సంబంధించిన పలువురు ముస్లిం పెద్దలు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో కె కె రాజు ని కలిసి అభినందించారు.

ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఇచ్చిన హామీలకు కట్టుబడి అన్ని నెరవేరుస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒకటేనని చెప్పవచ్చని ఆయన అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి ఆయన కృషి చేస్తున్నారని అలాగే ముస్లిం కోసం కూడా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ముస్లిం పెద్దలు స్టేట్ మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఫరూకి, నవాబ్, మునీర్ ఖాన్, ఆసిఫ్, అజ్మల్ ఖాన్ ఖాజీ, నూర్ అహ్మద్, రైజ్ ఉద్దీన్,మరియు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com